

జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



అవసరమైతే జీవో 252ను సవరిస్తాం


సంపుటి : 03 సంచిక : 314 ఎడిటర్ : ఈశ్వరయ్య పేజీలు : 08, సోమవారం 29-12-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆర్బీఐ వేలంపాటకు వెళ్తోంది



❖కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శల వర్షం కురిపించారు.

❖ప్రభుత్వం అప్పులను తెచ్చి రాష్ట్రాన్ని నడిపిస్తోందనే కోణంలో ఎమ్మెల్యే విమర్శలు చేశారు.

❖ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శల వర్షాన్ని కురిపించారు.

కూటమి ప్రభుత్వంపై వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విమర్శల వర్షం కురిపించారు. ప్రభుత్వం అప్పులను తెచ్చి రాష్ట్రాన్ని నడిపిస్తోందనే కోణంలో ఎమ్మెల్యే విమర్శలు చేశారు. మిగతా 2లో

## ఏఐ ప్రాజెక్టులకు ఏపీని సిద్ధం చేస్తున్నాం

ఈ జాబితాలో అట్టడుగున ఆంధ్రప్రదేశ్

'అక్షరాంధ్ర'తో ఈ ఏడాదిం 25 లక్షల మందికి శిక్షణ

వయోజనులకు పుస్తకాలు, ఈ-కంటెంట్ పంపిణీ

సెప్టెంబరు, మార్చిలో పరీక్షలు.. సర్టిఫికెట్ల జారీ

'కృత్రిమ మేధ(ఏఐ)ని అందిపుచ్చుకోవడంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండటం యాదృచ్ఛికం కాదు. పాలన, ఫిన్‌టెక్, ఆరోగ్య రంగం వంటి వాటిలో ఏఐ వినియోగాన్ని గణనీయంగా పెంచడం ద్వారా ఈ ఘనత సాధించాం' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు

'కృత్రిమ మేధ విస్తృత వినియోగం ద్వారా ఏఐ హబ్‌లు, డేటా సెంటర్లకు డిమాండ్ పెంచుతున్నాం.

అక్షరాస్యతలో అట్టడుగున ఉన్న ఏపీని సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం 'అక్షరాంధ్ర'కు శ్రీకారం చుట్టింది.

వయోజన విద్య కోసం ఇటీవల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది.

ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది.

### నాలుగేళ్లలో సంపూర్ణ అక్షరాస్యత

### రాష్ట్రంలో 81 లక్షల మంది నిరక్షరాస్యులు



అదే సమయంలో మౌలిక వసతులతో కూడిన ఏఐ డేటా సెంటర్లు, విద్యుత్తు, భూమి, త్వరితగతిన అనుమతులు ఇవ్వడం ద్వారా ఏపీని కృత్రిమ మేథ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనువుగా సిద్ధం చేస్తున్నాం' అంటూ లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

'కృత్రిమ మేధ(ఏఐ)ని అందిపుచ్చుకోవడంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండటం యాదృచ్ఛికం కాదు. పాలన, ఫిన్‌టెక్, ఆరోగ్య రంగం వంటి వాటిలో ఏఐ వినియోగాన్ని గణనీయంగా పెంచడం ద్వారా మిగతా 2లో

## రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి



▶▶అమరావతి రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

▶▶రాజధాని రైతుల సమస్యలపై సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించారు.

అమరావతి రాజధాని రైతుల సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.రాజధాని రైతుల సమస్యలపై సీఆర్డీఏ కార్యాలయంలో త్రిసభ్య కమిటీ సమావేశం నిర్వహించారు. మిగతా 2లో

## పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు

2001-2008 మధ్య పుతిన్, జార్జ్ బుష్ మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణ బహిర్గతం

పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమని బుష్‌తో పేర్కొన్న పుతిన్



రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్‌ల మధ్య 2001 నుంచి 2008 మధ్య జరిగిన ప్రైవేటు సంభాషణలు వెలుగులోకి వచ్చాయి. మిగతా 2లో

## హైదరాబాద్ పోలీసులకు థ్యాంక్స్ చెప్పిన అమెరికన్ సీఈఓ

క్రిప్టో కరెన్సీ సంస్థ కాయిన్ బేస్ పై ఇటీవల హ్యాకర్ల దాడి

తమ కస్టమర్ల డేటాను దొంగిలించే యత్నం జరిగిందన్న కాయిన్ బేస్ సీఈఓ

నిందితులకు సహకరించిన కాయిన్ బేస్ మాజీ సర్వీస్ ఏజెంట్.. అరెస్టు చేసిన హైదరాబాద్ పోలీసులు



అమెరికాకు చెందిన కాయిన్ బేస్ సంస్థ సీఈఓ బ్రియాన్ ఆర్మ్ స్ట్రాంగ్ హైదరాబాద్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. సైబర్ దుండగులను చాకచక్యంగా అరెస్టు చేశారంటూ మిగతా 2లో

## రష్యా 60 రోజుల కాల్పుల విరమణ పాటిస్తే.. శాంతి ప్రణాళిక రెఫరెండానికి రెడీ

క్లిష్టమైన ప్రాదేశిక నిర్ణయాలపై దేశవ్యాప్త రెఫరెండానికి జెలెన్‌స్కీ సుముఖత

60 రోజుల పాటు యుద్ధాన్ని ఆపితేనే అది జరుగుతుందన్న ఉక్రెయిన్ అధ్యక్షుడు



ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించేందుకు అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ ఒక సాహసోపేతమైన ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. మిగతా 2లో

## రేవంత్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్



❋ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్ చేశారు.

❋అభివృద్ధి విషయంలో కేంద్రంతో కాంగ్రెస్ ప్రభుత్వం కలిసివస్తోందని చెప్పారు.

❋గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఈ పరిస్థితి ఉండేది కాదని గుర్తుచేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడారు. అభివృద్ధి విషయంలో కేంద్రంతో కాంగ్రెస్ ప్రభుత్వం కలిసివస్తోందని చెప్పారు. మిగతా 2లో

## అసెంబ్లీ తర్వాతే 3 జిల్లాల్లో 'పాలమూరు' సభలు



⌘పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ప్రభుత్వ వైఖరిని ఎండగట్టాలని బీఆర్ఎస్ వ్యూహం

⌘పథకంతో లబ్ధి చేకూరే నియోజకవర్గాలవారీగా సన్నాహక సభలకు కేసీఆర్ ఆదేశం

⌘ఎర్రవల్లి నివాసంలో పార్టీ నేతలతో కీలక సమావేశం.. పాల్గొన్న కేటీఆర్, హరీశ్ తదితరులు

⌘తొలిరోజు అసెంబ్లీ సమావేశానికి కేసీఆర్ హాజరయ్యే అవకాశం

⌘సమావేశాల ఎజెండా చూశాక మిగతా రోజుల్లో హాజరుపై రానున్న స్పష్టత

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై బీఆర్ఎస్ తలపెట్టిన పోరుబాట బహిరంగ సభల షెడ్యూల్‌ను అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తర్వాతే ఖరారు చేయాలని ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం మిగతా 2లో






## 'గ్రీవెన్స్'లో వచ్చిన ఫిర్యాదుల్లో 90 శాతం రెవెన్యూ సమస్యలే

### 'మీ చేతికి మీ భూమి - 22ఏ భూ స్వేచ్ఛ'..

ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు

అధికారులకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారాలు

ముఖ్యమంత్రి చొరవతో కష్టాలకు సెలవ్

తక్షణ, శాశ్వత పరిష్కారమే లక్ష్యంగా చర్యలు

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు



ప్రభుత్వ రికార్డుల్లో నిషిద్ధ జాబితా 22-ఏలో చిక్కుకున్న భూ సమస్యలకు, భూ కబ్జాలకు ఇకపై విముక్తి లభిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. వైసీపీ పాలనలో చేపట్టిన మిగతా 2లో

## పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదు

ఈ మేరకు అమెరికాకు చెందిన నేషనల్ సెక్యూరిటీ ఆర్కైవ్స్ ఆ వివరాలను బహిర్గతం చేసింది. పర్వేజ్ ముషారఫ్ నేతృత్వంలోని అణు కార్యక్రమాన్ని అనాడు పుతిన్, జార్జ్ డబ్ల్యూ బుష్ తీవ్ర సమస్యగా పరిగణించినట్లు ఆ వివరాల ద్వారా తెలుస్తోంది.పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన ఒక సైనిక కూటమి అని పుతిన్ ఒకసారి నాటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ వద్ద ఆందోళన వ్యక్తం చేశారని ఇది వెల్లడిస్తోంది. 2001లో స్లోవేనియాలో జరిగిన ఓ సమావేశంలో పుతిన్, బుష్ హాజరయ్యారు. ఈ క్రమంలోనే పాక్ అణ్వాయుధాల అంశంపై వీరిరువురూ చర్చించారు. అణు కార్యక్రమాల నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న దేశాల విషయంలో వ్యవహరించినట్లుగా పాకిస్థాన్‌పై ఎందుకు ఒత్తిడి తీసుకురావడం లేదని పుతిన్ ప్రశ్నించారు.పాకిస్థాన్ అణ్వాయుధాలు కలిగిన సైనిక కూటమి అని, అక్కడ ప్రజాస్వామ్యం లేదని, మిలిటరీ పాలన ఉందని పుతిన్ పేర్కొన్నారు. కానీ పశ్చిమ దేశాలు పాకిస్థాన్‌పై ఎలాంటి ఒత్తిడి తీసుకురావడం లేదని ఆయన అన్నారు.

## హైదరాబాద్ పోలీసులకు థ్యాంక్స్ చెప్పిన అమెరికన్ సీఈఓ

ప్రశంసలు గుప్పించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. సైబర్ దుండగుల విషయంలో తమ కంపెనీ 'జీరో టాలరెన్స్' విధానం పాటిస్తుందని ఆయన స్పష్టం చేశారు.కాయిన్ బేస్ సంస్థ క్రిప్టో కరెన్సీకి సంబంధించిన కార్యకలాపాలు నిర్వహిస్తుంది. ఈ సంస్థపై ఇటీవల హ్యాకర్లు దాడి చేశారు. సంస్థకు చెందిన కస్టమర్ల డేటాను దొంగిలించి, 20 మిలియన్ డాలర్లను డిమాండ్ చేశారు. హ్యాకర్లకు సహకరించిన ఆ ఏజెంట్ భారతీయుడని బ్రియాన్ తన పోస్టులో పేర్కొన్నారు.తాజాగా ఆ నిందితుడిని హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేశారని చెబుతూ.. మన పోలీసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'హైదాబాద్ పోలీసులకు ధన్యవాదాలు. హ్యాకర్లకు సహకరించిన మిగతా వారికి కూడా ఇదే పరిస్థితి రానుంది' అని బ్రియాన్ ఆర్మ్‌స్ట్రాంగ్ పేర్కొన్నారు.

## రష్యా 60 రోజుల కాల్పుల విరమణ పాటిస్తే.. శాంతి ప్రణాళిక రెఫరెండానికి రెడీ

తన '20 సూత్రాల శాంతి ప్రణాళిక'పై దేశవ్యాప్తంగా ప్రజాభిప్రాయ సేకరణ (రెఫరెండం) నిర్వహించడానికి తాను సిద్ధమని, అయితే దీనికి రష్యా కనీసం 60 రోజుల పాటు కాల్పుల విరమణకు అంగీకరించాలని షరతు విధించారు. అమెరికా మీడియా సంస్థ 'యాక్సియోస్'కి ఇచ్చిన ఫోన్ ఇంటర్వ్యూలో జెలెన్‌స్కీ ఈ విషయాలను వెల్లడించారు.శాంతి ఒప్పందంలో భాగంగా ప్రాంతీయ సరిహద్దులు లేదా భూభాగాలకు సంబంధించిన నిర్ణయాలు సంక్లిష్టంగా మారితే, దానిపై తుది నిర్ణయాన్ని ఉక్రెయిన్ ప్రజలకే వదిలేస్తానని జెలెన్‌స్కీ స్పష్టం చేశారు. "ఇది చాలా కష్టమైన నిర్ణయం. అందుకే మొత్తం 20 పాయింట్ల ప్రణాళికను ప్రజల ముందు ఉంచడం సరైన మార్గమని నేను భావిస్తున్నాను. కానీ, బాంబు దాడులు జరుగుతున్నప్పుడు ప్రజలు ఓటు వేయలేరు.

## రేవంత్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి పాజిటివ్ కామెంట్స్

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ఈ పరిస్థితి ఉండేది కాదని గుర్తుచేశారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రధాని వచ్చినా అప్పటి సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని అన్నారు. ఇప్పుడు ఆ పరిస్థితి మారింది.. రాజకీయాలు పక్కన బెట్టి ప్రధానితో పాటు కేంద్రమంత్రులను కూడా సీఎం రేవంత్ రెడ్డి కలుస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఎవరైనా ఎన్నికల సమయంలోనే రాజకీయాలు చేయాలి.. మిగతా సమయంలో అందరికీ రాష్ట్ర అభివృద్ధే ముఖ్యమై ఉండాలని అన్నారు. విధానపరమైన అభ్యంతరాలు ఉంటే ప్రొటెస్ట్ చేయొచ్చని కిషన్ రెడ్డి సూచించారు. అంతకుముందు బీజేపీ స్టేట్ ఆఫీసులో వాజ్‌పేయి శత జయంతి ముగింపు ఉత్సవాల్లో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వాజ్‌పేయి జీవితం దేశ యువతకు ఆదర్శమన్నారు. గతంలో ఏ ప్రధాని సాహసించని విధంగా నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. అమెరికా వంటి అగ్ర దేశాలు బెదిరింపులకు పాల్పడినా లెక్కచేయకుండా.. భారత్ సత్తాను ప్రపంచానికి చాటారన్నారు. దేశ రక్షణ, గౌరవం విషయంలో ఆయన ఎప్పుడూ రాజీపడలేదని చెప్పారు.

## అసెంబ్లీ తర్వాతే 3 జిల్లాల్లో 'పాలమూరు' సభలు

కె. చంద్రశేఖర్‌రావు నిర్ణయించారు. ఈ పథకానికి నీటి కేటాయింపుల్లో జరుగుతున్న అన్యాయం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ఎండగట్టేందుకు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల పర్యిధిలో బహిరంగ సభలు నిర్వహించనున్న నేపథ్యంలో కేసీఆర్ శుక్రవారం ఎర్రవల్లి నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో కీలక భేటీ నిర్వహించారు.ఈ సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె. తారక రామారావుతోపాటు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, సి.లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో సభల నిర్వహణ షెడ్యూల్‌పై చర్చించినప్పటికీ అసెంబ్లీ సమావేశాల తర్వాతే ఖరారు చేయాలని కేసీఆర్ నిర్ణయించినట్లు తెలిసింది. అయితే బహిరంగ సభల తేదీల ఖరారు కోసం ఎదురుచూడకుండా క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని ఆదేశించారు.ఈ పథకంతో ప్రయోజనం చేకూరే అసెంబ్లీ నియోజవర్గాల పరిధిలో సన్నాహక సభలు, సమావేశాలు నిర్వహించాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి నియో జకవర్గ స్థాయి వరకు సభలు, సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. సభలు, సమావేశాల పోస్టర్లు, కరపత్రాలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు.

## ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆర్బీఐ వేలంపాటకు వెళ్తోంది

ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శల వర్షాన్ని కురిపించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వం ఆర్బీఐ వేలంపాటకు వెళ్తోందన్నారు. డిసెంబర్ 30న సెక్యూరిటీ బాండ్లను తనఖా పెట్టాలని చూస్తోందన్నారు. తద్వారా రూ.4వేల కోట్లు తెచ్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. అయితే తీసుకొచ్చే అప్పుకు వడ్డీ రేటు ఎంతో తెలియదన్నారు. వడ్డీ రేటు ఎంతున్నా కూడా అప్పు తీసుకోవాల్సిందేనని ఎద్దేవా చేశారు. లేదంటే పింఛన్లు ఇచ్చే పరిస్థితి లేదంటూ విమర్శించారు. ప్రణాళిక లేకపోవడం వల్ల ఆర్బీఐ దగ్గర ఏపీ దేహి అనే పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దయాదాక్షిణ్యాల మీద పింఛనర్లు ఆధారపడే పరిస్థితికి రాష్ట్రం వచ్చిందన్నారు. డిసెంబర్ 30న అప్పు పుట్టాలని, డిసెంబర్ 31న పింఛన్ రావాలని పింఛనర్లు దేవుడిపై భారం వేయడం తప్పితే ఏం చేయలేని పరిస్థితి నెలకొందంటూ నిట్టూర్చారు. ఎందుకంటే ఇది మంచి ప్రభుత్వం కాబట్టి.. హామీలు నెరవేరుస్తుంది కాబట్టి నమ్మాలన్నారు.అయితే వైసీపీ నేతల ఆరోపణలను టీడీపీ నేతలు తిప్పి కొడుతున్నారు. వైసీపీ పాలనలో చేసిన అప్పులు, ఆర్థిక తప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలోకి వెళ్లిందంటున్నారు.

## రైతు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి

దాదాపు 3 గంటలపాటు వివిధ అంశాలపై కమిటీ సభ్యులు చర్చించారు. రైతు సమస్యల పరిష్కారంపై కేంద్రమంత్రితో పాటు రాష్ట్ర మంత్రి నారాయణ, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ సమీక్షించారు. సమావేశం అనంతరం విలేకరులతో కేంద్రమంత్రి మాట్లాడారు. రైతులకు 30 ఏళ్ల లింక్ డాక్యుమెంట్లకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు అంగీకరించారన్నారు. రిటర్నబుల్ ప్లాట్లకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ఒప్పుకున్నారని వెల్లడించారు.రాజధాని పనుల్లో దాదాపు 10వేల మందికి ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ సంస్థల ఒప్పందంతో 1600ల మందికి ఉపాధి కల్పించాలని తెలియజేశారు. యువత నైపుణ్య శిక్షణతో ఉపాధి పొందేలా కాంట్రాక్టర్ సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. జరీబ్ భూముల సమస్యలపై ఇప్పటికే సర్వే పూర్తి చేశామన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా జరీబ్ భూమి రైతులకు న్యాయం చేస్తామన్నారు. లంక భూముల రిజిస్ట్రేషన్ కు దరఖాస్తులు చేసుకోవాలని రైతులను కోరారు. అసైన్డ్ భూములకు సంబంధించిన న్యాయపరమైన ఇబ్బందులను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పుకొచ్చారు.

### జరీబు, నాన్ జరీబు భూములపై రాష్ట్రస్థాయి కమిటీ ఏర్పాటు చేశాం

తిరుపతి, విజయవాడలకు గ్రేటర్ హోదా కల్పించడానికి కొన్ని ఇబ్బందులు ఉన్నాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ క్లారిటీ ఇచ్చారు. జనగణన ఉన్నందున విలీనానికి సంబంధించిన కొన్ని ఇబ్బందులు ఉండటంతో ఈ విషయంపై చర్చించలేదని తెలిపారు. జనగణన జరగబోతోంది కాబట్టి ప్రస్తుతం డీలిమిటేషన్ చేయకూడదనే కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు ఉన్నాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రస్తుతం గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రక్రియను కొంతకాలం వాయిదా వేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు మంత్రి నారాయణ.జిల్లాలు, డివిజన్లు, మండలాల పునర్విభజనపై మంత్రులు, అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏపీ సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు.

## అవసరమైతే జీవో 252ను సవరిస్తాం

జర్నలిస్టుల అక్రెడిటేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టుల అభ్యంతరాలను, సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని, అవసరమైతే జీవో 252కు సవరణలు చేస్తామని హామీ ఇచ్చారు. ఖమ్మం జిల్లా ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో శనివారం సాయంత్రం జరిగిన ఓ కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ యూనియన్ నాయకులు మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. డెస్క్ జర్నలిస్టులకు అన్యాయం చేయొద్దని, అక్రెడిటేషన్ కార్డులకు సంబంధించిన జీవోలో మార్పులు చేయాలని కోరారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ డెస్క్, ఫీల్డ్ జర్నలిస్టుల కార్డుల్లో తేడా ఉంటుందే కానీ.. సౌకర్యాలు, సదుపాయాలు, సంక్షేమ పథకాలు అందించడంలో ఎలాంటి తేడా ఉండదని తెలిపారు. పెద్ద పత్రికలు, కేబుల్ టీవీలకు అక్రెడిటేషన్ కార్డుల కోటా తగ్గిందన్న అంశం తమ దృష్టికి వచ్చిందని, దాన్ని పరిశీలించి సరి చేస్తామన్నారు. దేశంలోనే అత్యధిక అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చిన రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందని పేర్కొన్నారు.

# సీడబ్ల్యూసీ సమావేశానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

లోపాలపై విస్తృతంగా చర్చించనున్నారు. అదే విధంగా పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు మార్చడంపై దేశవ్యాప్త ఆందోళనకు కార్యాచరణను ఖరారు చేసే అవకాశం ఉంది. అదేవిధంగా ప్రస్తుత ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై చర్చించి కొన్ని తీర్మానాలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఓట్ల తొలగింపు, అలాగే పశ్చిమ బెంగాల్, అస్సాం, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో జరగబోయే ఎన్నికల సమయంలో పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన కార్యాచరణపై కూడా సీడబ్ల్యూసీలో ప్రధానంగా చర్చ జరగనుంది. రాష్ట్రంలోని నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం(28న) అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. 2014 నుంచి 2023 దాకా నీటి ప్రాజెక్టులపై గత ప్రభుత్వం అనుసరించిన విధానం, కేటాయింపులు, వెచ్చించిన నిధులు, జరిగిన నష్టంపై ఈ సమీక్షలో చర్చించనున్నారు. భారీ వడ్డీతో తీసుకున్న రుణాలు, ఈ రెండేళ్ల కాలంలో ఆ రుణభారం తీర్చడానికి ఏ మేరకు చెల్లింపులు చేయాల్సి వచ్చిందన్న దానిపైనా సమీక్షించనున్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ హయాంలో రెండేళ్లుగా ప్రాజెక్టులకు చేసిన కేటాయింపులు, పనులపై కూడా చర్చించనున్నారు. ప్రధానంగా పాలమూరు-రంగారెడ్డితో పాటు కృష్ణా బేసిన్‌లోని వివిధ ప్రాజెక్టుల పనులను ఏ విధంగా చేపట్టారు? రీడిజైనింగ్ వల్ల పనుల్లో జరిగిన జాప్యం, ఏ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎంత కాలం పాటు ఆలస్యమయ్యాయి? తదితర వివరాలపై సీఎం రేవంత్ అధికారులను ఆరా తీయనున్నారు. 29నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే. ఇదిలా ఉండగా, జనవరి 1న మహాత్మాజ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటిపారుదలశాఖపై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. 2014-23 మధ్యకాలంలో జరిగిన పరిణామాలను వివరించనున్నారు. దీనికి సీఎం రేవంత్‌తో పాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరు కానున్నారు.

జీహెచ్ఎంసీపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జీహెచ్ఎంసీ పరిధిని ఔటర్ రింగ్ రోడ్ వరకు విస్తరించడంతో పాటు, జోన్లు సర్కిల్స్ సంఖ్యను పెంచుతూ అధికారిక నోటిఫికేషన్ విడుదల చేసింది.ఇప్పటి వరకు ఉన్న 6 జోన్లను 12కు పెంచుతూ, 30 సర్కిల్స్‌ను 60కు పెంచినట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొత్తగా ఏర్పాటైన జోన్లలో ఉప్పల్, కుత్బుల్లాపూర్, మల్కాజ్‌గిరి, శంషాబాద్, గోల్కొండ, రాజేంద్రనగర్ ఉన్నాయి. ఈ కొత్త జోన్లలో ప్రత్యేక జోనల్ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే, వార్డు ఆఫీసుల్లో కొత్త సర్కిల్ కార్యాలయాలు ఏర్పాటవుతాయి. త్వరలోనే ఈ కొత్త జోనల్, సర్కిల్ కార్యాలయాల ద్వారా పరిపాలన కొనసాగనుంది.జీహెచ్ఎంసీ వార్డుల డీ లిమిటేషన్‌పై కూడా ప్రభుత్వం ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 300 వార్డులు ఖరారు చేశారు. ఈ నెల 9న ప్రిలిమినరీ నోటిఫికేషన్ విడుదల చేసిన అధికారులు, పదిరోజుల పాటు ప్రజల అభ్యంతరాలను స్వీకరించారు. ఈ సమయంలో 6 వేలకు పైగా అభ్యంతరాలు అందాయి. వాటిలో సహేతుకమైన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని, ఈరోజు ఫైనల్ నోటిఫికేషన్ విడుదల చేశారు.ఈ నిర్ణయంతో GHMCపరిధిలో పరిపాలన మరింత విస్తృతమవుతుంది. ప్రజలకు సమీపంలోనే జోనల్, సర్కిల్ కార్యాలయాలు ఉండటం వల్ల స్థానిక సమస్యలు త్వరగా పరిష్కారం కానున్నాయి. కొత్త వార్డుల ఏర్పాటుతో ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మూడింట రెండొంతుల మెజార్టీతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. 119 నియోజకవర్గాలు ఉంటే 80 సీట్లతో, డీలిమిటేషన్‌తో 153 ఉంటే 100 సీట్లకు పైగా గెలిచి అధికారంలోకి వస్తాం'అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 'నీ రాజకీయమేందో నేను చూస్తా. నేను రాజకీయం చేసినంత కాలం కల్వకుంట్ల కాలకూట విషం లాంటి కేసీఆర్ కుటుంబాన్ని అధికారంలోకి రానివ్వ. కొడంగల్ బిడ్డగా ఈ గడ్డ మీద నుంచి శపథం చేస్తున్నా. నేను రాజకీయాల్లో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబానికి అధికారం అనేది ఓ కల. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ చరిత్ర గతమే. మీ పార్టీకి, మీకు భవిష్యత్ లేదు. రాష్ట్రానికి నీ తరఫున ఒరిగేదేమీ లేదు. తెలంగాణ భవిష్యత్ కాంగ్రెస్సే'అని రేవంత్ అన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కోస్గిలోని ఓ ఫంక్షన్ హాల్లో బుధవారం కొడంగల్ నియోజక వర్గంలోని పంచాయతీ పాలకవర్గాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నూతన సర్పంచ్‌లకు శాలువాలు కప్పి సన్మానించిన తర్వాత సీఎం మాట్లాడారు. ఆయన మాటల్లోనే... 'కేసీఆర్.. నీ వయసు, అనుభవానికి గౌరవిస్తాం. ప్రతిపక్ష నాయకుడిగా మీకు హోదా ఉంది. శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేశాం. 29 నుంచి చర్చలు జరగనున్నాయి. ఆ రోజు మీరు అడిగినన్ని రోజులు అసెంబ్లీ నడిపిస్తాం. మీరు చెప్పినవన్నీ చర్చకు పెడతాం. ముఖాముఖి చర్చిద్దాం. వెనుక మాట్లాడి.. వెనుక ఉరుకుడు కాదు. అభివృద్ధి, రైతు భరోసా, రుణమాఫీ, ఆడబిడ్డలకు ఇచ్చిన ఉచిత బస్సు మీద మాట్లాడుదామా చెప్పండి. లేకపోతే మీరు ఏం కోరుకుంటారో చెప్పండి. అప్పులా, నీళ్లా, మీరు కట్టి కూలిన కాళేశ్వరమా, టెలిఫోన్ ట్యాపింగా, ఇంకా అభివృద్ధి మీదనా. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లపైనా.. దేనిపైనైనా నేను సిద్ధం. మీరు మోహం చాటేసి.. ఖాళీగా ఉన్నప్పుడు పార్టీ ఆఫీస్‌కు వచ్చి.. పది మంది చెంచాలను పెట్టుకుని వారి ముందు పొంకనాలు కొట్టుడు కాదు. రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ అంటూ సభ పెడతాడట. మీరు ఎక్కడైనా పెట్టుకోండి. నేను వద్దన్నానా. ఎన్నికలు ముగిసినయ్.. ఇంకా సందులకు రమ్మంటే ఎలా? చర్చ చేయడానికి సభ ఉంది. ప్రజలు అసెంబ్లీలో చర్చ చేయమని చెబుతుండ్రు. ఎవరేం మాట్లాడుతారో వారు వింటరు. ఆ తర్వాత విజ్ఞులైన ప్రజలే తీర్మానం చేస్తరు. కేసీఆర్ తన ఫామ్‌హౌస్‌నే బందీఖానా చేసుకున్నడు. ఆయన్ను అరెస్ట్ చేసి చర్లపల్లి, చంచల్‌గూడకు పంపించినా ఇదే అయితది. ప్రభుత్వానికి తిండి బరువు.

# ఏఐ ప్రాజెక్టులకు ఏపీని సిద్ధం చేస్తున్నాం

ఈ ఘనత సాధించాం' అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. 'కృత్రిమ మేధ విస్తృత వినియోగం ద్వారా ఏఐ హబ్‌లు, డేటా సెంటర్లకు డిమాండ్ పెంచుతున్నాం. అదే సమయంలో మౌలిక వసతులతో కూడిన ఏఐ డేటా సెంటర్లు, విద్యుత్తు, భూమి, త్వరితగతిన అనుమతులు ఇవ్వడం ద్వారా ఏపీని కృత్రిమ మేధ ప్రాజెక్టుల ఏర్పాటుకు అనువుగా సిద్ధం చేస్తున్నాం' అంటూ లోకేశ్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తన పోస్టుకు ఏఐ అడాప్షన్ ర్యాంకింగ్‌లో 53 శాతంతో ఇండియా అగ్రస్థానంలో నిలిచిందన్న వార్తను ట్యాగ్ చేశారు.అక్షరాస్యతలో అట్టడుగున ఉన్న ఏపీని సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం 'అక్షరాంధ్ర'కు శ్రీకారం చుట్టింది. వయోజన విద్య కోసం ఇటీవల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ఏడాది 25 లక్షల మందిని అక్షరాస్యులుగా మార్చాలని లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఈ విధంగా వచ్చే నాలుగేళ్లలో మొత్తం 81లక్షల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి సంపూర్ణ అక్షరాస్యత సాధించే దిశగా అడుగులు వేస్తోంది. కేంద్ర ప్రభుత్వం తాజా అంచనాల ప్రకారం అక్షరాస్యతలో ఏపీ చిట్టచివరన నిలిచింది. రాష్ట్రంలో 72.6 శాతం మంది మాత్రమే అక్షరాస్యులు ఉన్నారు. 81 లక్షల మందికి చదవడం, రాయడం తెలియదు. అంకెలపై అవగాహన లేదు. బిహార్ (74.3%), మధ్యప్రదేశ్ (75.2%), రాజస్థాన్ (75.8%), జారండ్ (76.7%) అక్షరాస్యత రేటులో మనకంటే ముందున్నాయి. ఈ జాబితాలో 98.2 శాతంతో మిజోరం అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో లక్షద్వీప్, త్రిపుర, కేరళ, నాగాలాండ్ రాష్ట్రాలున్నాయి. పొరుగున ఉన్న తెలంగాణలో అక్షరాస్యత రేటు 76.9 శాతంగా ఉంది. ఏపీ అంటే చదువులో టాప్‌లో ఉంటారని దేశవ్యాప్తంగా ఒక భావన ఉంది. కొన్నేళ్లుగా జేఈఈ, సివిల్స్ ఫలితాల్లో తెలుగు విద్యార్థులే ఎక్కువగా ఉంటున్నారు. అలాంటిది ఏపీలోనే అతి తక్కువ అక్షరాస్యత ఉండటం గమనార్హం.

ఏటా రెండుసార్లు పరీక్షలు

అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా 15 నుంచి 59 ఏళ్ల వయసున్న వారికి చదవడం, రాయడం, చిన్నపాటి లెక్కలను నేర్పుతారు. స్థానికంగా ఉన్న టెన్త్, ఆపై తరగతుల విద్యార్థులు, స్వయం సహాయక బృందాల్లో చదువుకున్న వారిని ఇన్‌స్ట్రక్టర్లుగా నియమిస్తారు. వర్ణమాల, సరళమైన పదాలు, వాక్యాలు నేర్పిస్తారు. వెయ్యి వరకు అంకెలు, కూడికలు, తీసివేతలు, భాగాహారాలు, కిలోలు, లీటర్లు, మీటర్ల వంటి కొలతలతో పాటు గడియారం, క్యాలెండర్లను చూసి అర్థం చేసుకోవడం, బస్టాండ్ల లాంటి ప్రాంతాల్లో డిజిటల్ అంకెలను గుర్తించడంపై అవగాహన కల్పిస్తారు. బ్యాంకుల్లో డిపాజిట్, విత్‌డ్రా ఫాంలు నింపడం వరకు శిక్షణ ఇస్తారు. వంద గంటల పాటు పాఠాలు చెప్పిన అనంతరం ప్రతి సంవత్సరం సెప్టెంబరు, మార్చిలో పరీక్షలు నిర్వహించి అక్షరాస్యులను ప్రకటిస్తారు. అనంతరం వారికి సర్టిఫికెట్లు కూడా అందజేస్తారు.

2029 నాటికి వంద శాతం

ఈ ఏడాది 25లక్షలు, 2026-27లో 25లక్షలు, 2027-28లో 25లక్షలు, 2028-29లో 6లక్షల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. వీరిని తొలుత రిజిస్టర్ చేసి గ్రూపులుగా ఏర్పాటుచేస్తారు. వారికి ట్రైనర్లను నియమిస్తారు. వయోజనులకు పుస్తకాలు, ఈ-కంటెంట్ పంపిణీ చేస్తారు. శిక్షకుల ద్వారా రోజూ సాయంత్రం వేళల్లో తరగతులు నిర్వహించి పాఠాలు చెప్తారు. ప్రతి సంవత్సరం ఎక్కువ మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దిన శిక్షకులకు ప్రశంసా పత్రాలు ఇస్తారు.

రేవంత్ గుండె ఆగి చనిపోతాడని సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నేత దోసల అనిల్, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు."మా అయ్య మొగోడు, తెలంగాణ తెచ్చిన మొనగాడు. ఆయన పేరు నేను బరాబర్ చెప్పుకుంటా" అని కేటీఆర్ అన్నారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ రెడ్డికి వచ్చిన నొప్పేంటని ప్రశ్నించారు. "రేవంత్ అల్లుడు కూడా ఆంధ్ర వ్యక్తే కదా? ఆయన చిట్టినాయుడు కాదు, భీమవరం బుల్లోడు" అంటూ వ్యక్తిగత విమర్శలు చేశారు. సంచులు మోసి, జైలుకు వెళ్లి, పేమెంట్ కోటాలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని కేటీఆర్ ఆరోపించారు.ఎన్నికల హామీలను విస్మరించారని విమర్శిస్తూ, రేవంత్ రెడ్డిని "ఎనుముల రేవంత్ కాదు, ఎగవేతల రేవంత్ రెడ్డి" అని అభివర్ణించారు. కల్యాణలక్ష్మికి తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని సోనియా, ప్రియాంక గాంధీలపై ఒట్టువేసి ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు. హామీల గురించి ప్రశ్నిస్తే "గుడ్లు పీకి గోటీలు ఆడుతా", "లాగుల తొండలు ఇడుస్తా" అంటూ రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న భాష దారుణంగా ఉందని అన్నారు. తాను తిట్టాలనుకుంటే మూడు భాషల్లో పొల్లు పొల్లు తిట్టగలనని హెచ్చరించారు.రాబోయే ఎన్నికల్లో కొడంగల్‌లో రేవంత్ రెడ్డిని ఓడించే బాధ్యత తమదేనని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కేసీఆర్ అడగడంలో తప్పేముందని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

# 'గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల్లో 90 శాతం రెవెన్యూ సమస్యలే.

భూముల రీసర్వేతో రైతులకు, ప్రజలకు సమస్యలు ఎదురయ్యాయి. వాటిని పరిష్కరించేందుకుగాను శుక్రవారం జడ్పీ సమావేశ మందిరంలో 'మీ చేతికి మీ భూమి- 22ఏ భూ స్వేచ్ఛ' పేరిట ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'గ్రీవెన్స్‌లో వచ్చిన ఫిర్యాదుల్లో 90 శాతం రెవెన్యూ సమస్యలే. సమస్యల తక్షణ పరిష్కారానికి కలెక్టర్ నుంచి వీఆర్వో స్థాయి వరకు అధికారులందరినీ ఒకేచోట చేర్చి ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేశాం. అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించి, బాధితులకు సంబంధిత పత్రాలను కూడా అందజేస్తాం. ముఖ్యమంత్రి భూ సమస్యలను వేగంగా, శాశ్వతంగా పరిష్కరించేందుకు తహసీల్దార్లకు, ఆర్డీవోలకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తూ జీవో జారీ చేశారు. న్యాయపరమైన సమస్యలు ఉన్నవి మినహా మిగిలినవి పరిష్కరించి రికార్డులను అప్‌డేట్ చేయాలి. గత ప్రభుత్వ హయాంలో గ్రామాలకు గ్రామాలే 22-ఏ పరిధిలోకి వెళ్లాయి. వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తాం. ఇకపై కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ముఖ్యమంత్రి చొరవతో భూ కష్టాలకు ఇక సెలవ్' అని తెలిపారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ.. ప్రతీ ఫిర్యాదును 'ఈ-ఆఫీస్' ద్వారా నమోదు చేసి, ఇక్కడే ఉన్న అధికారులు తక్షణమే పరిష్కరిస్తారని తెలిపారు.గ్రీవెన్స్‌లో పరిష్కరించిన సుమారు 200 మందికి భూ విముక్తి ధ్రువీకరణ పత్రాలను మంత్రి అచ్చెన్న అందజేశారు. సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం గ్రామానికి చెందిన మల్లా భారతమ్మ తొలి ధ్రువీకరణ పత్రాన్ని అందుకున్నారు. ఆమె మాట్లాడుతూ 'ఏళ్లుగా మా భూమి 22-ఏలో చిక్కుకుపోయింది. నాతోపాటు మరో 19మంది ఇదే సమస్యతో సతమతమవుతున్నాం. ఈ గ్రీవెన్స్‌లో తక్షణ పరిష్కారం లభించడం ఎంతో ఆనందంగా ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి మా హృదయపూర్వక కృతజ్ఞతలు' అని తెలిపారు. అలాగే సోంపేట మండలానికి చెందిన సనపల వాసుదేవరావు, మందసకు చెందిన జుత్తు తారకేశ్వరరావు, ఎచ్చెర్ల మండలానికి చెందిన కొణతల అప్పారావు తదితరులు ధ్రువపత్రాలను అందుకుని సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్వో లక్ష్మణమూర్తి, డిప్యూటీ కలెక్టర్లు పద్మావతి, లావణ్య, ఆర్డీవోలు సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్, తహసీల్దార్లు, సర్వేయర్లు, దేవదాయశాఖ, రిజిస్ట్రేషన్, అటవీ శాఖ అధికారులు, వీఆర్వోలు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ప్రజలు తమ చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఇకపై ఉండదని.. ముఖ్యంగా 22ఏ భూ సమస్యల నుంచి రైతులకు, సామాన్యులకు విముక్తి కలిగించి, వారి భూమిపై వారికి పూర్తి హక్కు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీ చేతికి మీ భూమి - 22ఏ భూ స్వేచ్ఛ' ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆయన పాల్గొని 10 గంటల పాటు ఏకధాటిగా ఫిర్యాదులు స్వీకరించారు. సాధ్యమైనంత వరకూ వాటికి అక్కడికక్కడే పరిష్కారం చూపారు. క్షేత్రస్థాయిలోనే పరిష్కారంఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. గ్రీవెన్స్‌కు వస్తున్న వినతుల్లో 90 శాతం రెవెన్యూ సంబంధిత సమస్యలే ఉంటున్నాయని గుర్తు చేశారు. వీటిని పరిష్కరించేందుకు వీఆర్వో స్థాయి నుంచి కలెక్టర్ వరకు యంత్రాంగమంతా ఒకే చోట చేరి ప్రత్యేక దృష్టి సారించామన్నారు.

# 2.80 లక్షల కోట్లు అప్పులు చేసినా ఏ ఒక్క దానికీ బాధ్యతగా లెక్కలు చూపించడం లేదు

ఏ ఒక్క సంక్షేమ పథకం అమలు చేయకపోయినా, రాష్ట్రంలో అభివృద్ధి ఆనవాళ్లు కూడా కనిపించకపోయినా అప్పులు మాత్రం రూ. 2.80 లక్షల కోట్లకు చేరుకున్నాయని వివరించారు.కూటమి ప్రభుత్వం చేస్తున్న అప్పులకు లెక్కలుంటే చూపించాలని శివశంకర్ డిమాండ్ చేశారు. మార్క్‌ఫెడ్ నుంచి రూ.18 వేల కోట్లు అప్పులు తెచ్చి కూడా మామిడి రైతులకు మద్దతు ధర కింద చెల్లించాల్సిన రూ. 260 కోట్లు కూడా ఇవ్వలేదని వివరించారు. చంద్రబాబు అప్పుల ద్వారా తెస్తున్న డబ్బంతా ఆయన బినామీల జేబుల్లోకే చేరుతోందని, అప్పులు తెచ్చిన డబ్బుతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్‌లు ప్రత్యేక విమానాల్లో తిరుగుతూ జల్సాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో రెండేళ్లు కరోనా సంక్షోభాన్ని ఎదుర్కొంటూ కూడా కేవలం రూ. 3.72 లక్షల కోట్లు అప్పులు చేశారని, అందులోనూ రూ. 2.73 లక్షల కోట్లు డీబీటీ ద్వారా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారని వెల్లడించారు. కానీ కూటమి ప్రభుత్వం ఏడాదిన్నరలోనే 2.80 లక్షల కోట్లు అప్పులు చేసినా ఏ ఒక్క దానికీ బాధ్యతగా లెక్కలు చూపించడం లేదని చెప్పారు. పోర్టులు, మెడికల్ కాలేజీలు, ఇళ్ల స్థలాల పంపిణీ, గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు వంటి వాటి ద్వారా వైఎస్ జగన్ సృష్టించిన సంపదను కూటమి నాయకులు దోచుకుతింటున్నారని పుత్తా శివశంకర్ మండిపడ్డారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాదిన్నరలోనే అప్పులు రూ.2.80 లక్షల కోట్లను మించిపోయాయి. మంగళవారం వారం వచ్చిందంటే అప్పుల కోసం ఆర్బీఐ చుట్టూ తిరుగుతున్న పరిస్థితి. బడ్జెట్ పరిధిలో చేసిన అప్పులు రూ.1,58,880 కోట్లు కాగా వివిధ కార్పొరేషన్లకు ప్రభుత్వం గ్యారెంటీ ఇస్తూ చేసిన అప్పులు రూ. 71,295 కోట్లు. అమరావతి సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్.. నిర్మాణానికి ఒక్క రూపాయి కూడా అవసరం లేదంటూనే రాజధాని కోసం చేసిన అప్పు రూ. 47,387 కోట్లు. ఇంత భారీగా అప్పులు చేసి కూడా ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సక్రమంగా అమలు చేయలేదు.రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి చేసిన ఆనవాళ్లు కనిపించడం లేదు. డీఏలు, పీఆర్సీ, పెండింగ్ బిల్లులు సంగతి పక్కనపెడితే కనీసం ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతం ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చడం లేదు. పదిహేనో తేదీ వచ్చినా కొన్ని శాఖల ఉద్యోగులకు జీతాలు జమ కావడం లేదు. కానీ అప్పు చేసి తెచ్చిన ఈ డబ్బంతా ఏమవుతున్నట్టు అని ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో కరోనా సంక్షోభం ఉన్నప్పటికీ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ అప్పులు తీసుకొచ్చి వైఎస్ జగన్ సంక్షేమ పథకాలను అమలు చేశారు. ఇంకోపక్క మెడికల్ కాలేజీలు, పోర్టులు, ఎయిర్‌పోర్టుల నిర్మాణాలు, గ్రామాల్లో సచివాలయాలు, ఆర్బీకే సెంటర్లు, హెల్త్ క్లీనిక్‌లు నిర్మించారు.

# మరో దేశవ్యాప్త ప్రజా ఉద్యమానికి రెడీ

ఈ భేటీకి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేష్, దిగ్విజయ్ సింగ్, ఇతర సీనియర్‌లు.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యారు. జాతీయ ఉపాధి హామీ పథకం పేరును వీబీ జీ రామ్ జీ మార్చడంపై కాంగ్రెస్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. మహాత్మా గాంధీ పేరును బీజేపీ ప్రభుత్వం తుడిచి వేసే ప్రయత్నం చేస్తుందని మండిపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ అంశంపైనే దేశవ్యాప్త పోరాటాలు చేయాలని నిర్ణయించింది. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే మాట్లాడుతూ.. ఎంజీఎన్ఆర్ఈజీఏ రద్దుతో కోట్లాది పేదలకు ఉపాధి కరువు. పథకాన్ని రద్దు చేయడం(పేరు మార్చడం)మహాత్మా గాంధీకి అవమానమే. యూపీఏ హయాంలో.. దళితులు, ఆదివాసీలు, మహిళలకు భరోసా ఇచ్చిన పథకం. అలాంటి పథకాన్ని ఎలాంటి అధ్యయనం లేకుండా రద్దు చేశారు. హయాంలో అమలైన హక్కులను కావాలనే కూల్చేస్తున్నారు. పని హక్కు మీద మోదీ సర్కార్ చేస్తున్న క్రూర దాడి ఇది. పేదల కంటే కార్పొరేట్ల లాభాలే కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యం. మూడు నల్ల వ్యవసాయ చట్టాల తరహాలోనే. .. ఎంజీఎన్ఆర్ఈజీఏ %వీ+చీ=జు+ూ%పై దేశవ్యాప్త పోరాటం అవసరం. కాంగ్రెస్ ప్రజా ఉద్యమానికి సిద్ధం. ఇందుకు సంబంధించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం" అని ప్రకటించారాయన. అలాగే.. ఈడీ, ఐటీ, సీబీఐలాంటి దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తోంది. ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కులపై కుట్ర జరుగుతోంది. దళితులు, ఆదివాసీలు, మైనారిటీల పేర్లు తొలగించొద్దు. నేషనల్ హెరాల్డ్ కేసులో న్యాయ పోరాటం కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌లో హిందూ మైనారిటీలపై దాడులు కాంగ్రెస్ పార్టీ ఖండిస్తోంది. అలాగే.. దేశంలో సామరస్యం దెబ్బతీసే ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు.కాంగ్రెస్ 'సంస్థా శ్రీజన్ అభియాన్' కొనసాగుతోంది. ఇప్పటికే 500 జిల్లాల్లో జిల్లా అధ్యక్షుల నియామకం పూర్తి అయ్యింది. బూత్ స్థాయి వరకూ పార్టీ బలోపేతం చేస్తాం. 2026లో జరగబోయే ఎన్నికలకు కాంగ్రెస్ సిద్ధంగా ఉంది అని ఖర్గే అన్నారు. చాలాకాలంగా కాంగ్రెస్ కీలక సమావేశాలకు సైతం దూరంగా ఉంటూ.. హాట్ టాపిక్‌గా మారిన తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ ఎట్టకేలకు ఇవాళ సీడబ్ల్యూసీ భేటీకి హాజరయ్యారు.

## జిల్లా వ్యాప్తంగా 140వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఆలేరు డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** కాంగ్రెస్ పార్టీ 140 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం నాడు ఈ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఆలేరు నియోజకవర్గ కేంద్రంతో పాటు యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి గ్రామంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య స్వయంగా పార్టీ జెండాలను ఎగురవేయగా వివిధ గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలలో పార్టీ అధ్యక్షులు పార్టీ జెండాలను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ దేశంలో చేసిన పోరాటాలను, ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆనందిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఎదురు దాడి చేశారు....

## వార్డు సభ్యులను సన్మానించిన టిఆర్ఎస్కెవి నాయకులు



**యాదగిరిగుట్ట డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన వార్డు సభ్యులను ఆదివారం నాడు టిఆర్ఎస్కెవి యూనియన్ ప్రతినిధులు శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు బరిగే నర్సింహులు, గువ్వల శ్రీనివాస్, బర్మ సత్తయ్య, జాకిర్లపురం సత్యనారాయణ, జి లక్ష్మీ నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు....

## ఆర్యవైశ్య మండల అధ్యక్షులుగా మధుసూదన్ ఎన్నిక





**ఆలేరు డిసెంబర్ 28.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు నాగవల్లి మధుసూదన్ ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నాడు ఆర్యవైశ్య భవన్లో జరిగిన సమావేశంలో సభ్యులు మధుసూదన్ ను ఎన్నుకున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఈ సందర్భంగా మధుసూదన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను అధ్యక్షునిగా ఎన్నుకున్న సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొన్న సుధగాని





**ఆలేరు డిసెంబర్ 28.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు, సుధ గాని ఫౌండేషన్ చైర్మన్ సుధ గాని హరిశంకర్ గౌడ్ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కరుణ, కటాక్షంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి మాలదారులు, భక్తులు, పుర ప్రముఖులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు ఆర్టిఐ కమిషనర్లను ఆహ్వానించిన స్వర్ణగిరి దేవాలయ నిర్వాహకులు





**భువనగిరి డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి ఇలా వైకుంటపురం అయిన స్వర్ణ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఆహ్వాన పత్రికలను రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు పోరెడ్డి అయోధ్య రెడ్డి, పివి శ్రీనివాస్ లకు ఆలయ అధికారులు ఆదివారంనాడు అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో తిరుమలగా విరజిల్లుతున్న స్వర్ణ గిరి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచుతున్నదని అన్నారు. తిరుమలకు వెళ్లలేని భక్తులకు వెంకటేశ్వర స్వామి ఇక్కడే దర్శనం ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయమని అయోధ్య రెడ్డి చెప్పారు. ఆలయం భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెంది, ప్రజలకు అందుబాటులోకి రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.....

## రవాణా సౌకర్యాన్ని మరింత ఆధునికరించి, వినియోగంలోకి తీసుకువస్తాం

మంత్రి, ప్రభుత్వ విప్, ఎంపీ, ఎమ్మెల్యేల హామీ....







**భువనగిరి డిసెంబర్ 28.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యాలు మరింత ఆధునీకరించి, వినియోగంలోకి తీసుకురావడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర రోడ్లు భవనాలు , సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు అన్నారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రం నుండి మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి వరకు 49.50 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన రహదారిని వారు ప్రారంభించారు. ముందుగా వలిగొండ మండలంలోని సుంకిశాల గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రహదారి ద్వారా ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని ఆశ భావం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు అవసరమైన మౌలిక వసతులను బలోపేతం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఆ దిశగా ఈ రహదారి కీలక పాత్ర పోషించనుందని చెప్పారు. నాణ్యమైన రహదారులు, సమగ్ర అభివృద్ధి అనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. ప్రతి గ్రామం అభివృద్ధితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు....

# ఉన్నావ్ అత్యాచార నిందితుడు, బిజెపి మాజీ ఎమ్మెల్యే డెంగార్ విడుదల ను వ్యతిరేకిద్దాం

### బాధితురాలి మాతృమూర్తిని నిర్బంధించడాన్ని తప్పు పడుదాం....

### ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సీత పిలుపు....









**ఆలేరు డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** ఉన్నావ్ హత్యాచార నిందితుడు బాధితురాలి తండ్రితో సహా మరో ఇద్దరిని హత్య చేసిన బిజెపి మాజీ ఎమ్మెల్యే సింగార్ ను బెయిల్ పై విడుదల చేయడాన్ని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) తప్పు పట్టింది. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో హత్యాచార నిందితుడు సెంగారుకు బెయిల్ ఇవ్వడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని ఉన్న 2017లో మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసిన ఘటనలో నేరస్తుడు, మాజీ బిజెపి ఎమ్మెల్యే కులదీప్ సింగార్ కేసు విచారణ సందర్భంగా అధికార పార్టీ యంత్రాంగం మొత్తం ఎమ్మెల్యేకి మద్దతుగా నిలబడి, న్యాయం కోసం వెళ్ళిన బాధితురాలు తండ్రిని పోలీస్ కస్టడీలో హత్య చేశారని గుర్తు చేశారు. బాధితులను తీవ్రంగా బెదిరించి, బాధితురాలు కోర్టుకు హాజరై వస్తుంటే తాను ప్రయాణిస్తున్న వాహనాన్ని ప్రమాదానికి గురిచేసి అందులో ప్రయాణిస్తున్న ఇద్దరి మరణానికి కారకులు అయ్యారని ఆరోపించారు. బాధితురాలు చావు నుండి తప్పించుకోగలిగిందని తెలిపారు. ఈ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తం అయ్యాయని వివరించారు. సుప్రీంకోర్టు స్పందించి ఈ కేసును ఢిల్లీ కోర్టుకు బదిలీ చేసిందని అన్నారు. ఆగస్టు ఒకటి 2019 న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హత్యాచారం కేసుతోపాటు బాధితురాలు తండ్రి హత్య కేసు, ప్రమాదం కేసులను ఉత్తరప్రదేశ్లోని రాయల్ కోర్టు నుండి ఢిల్లీ ట్రైన్ కోర్టుకు బదిలీ అయ్యాయని వివరించారు. అత్యాచారం కేసులు 2019 లో ట్రయల్ కోర్టు సెగార్ను దోషిగా పరిగణిస్తూ, యావత్ జీవకారగార శిక్ష విధించిందని అన్నారు. కోర్టు తీర్పుపై నిందితుడు ఢిల్లీ హైకోర్టుకు అప్పీల్ చేసుకోగా విచారణ ముగిసే వరకు శిక్షను నిర్మిస్తూ డిసెంబర్ 23, 2025న అతనికి బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. ఇది అత్యంత అమానవీయమైన తీర్పు అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. బాధితురాలి తండ్రిని, మరో ఇద్దరినీ హత్య చేసిన నిందితుడు బయట ఉండడంతో బాధితురాలికి, ఆమె మాతృమూర్తికి రక్షణ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ద్వారా బాధితురాలికి న్యాయం జరగడానికి అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యంత తీర్పు వలన తనకు ఎదురయ్యే ముప్పును, బాధలు వ్యక్తపరుస్తూ బాధితురాలు మీడియాతో తన మాతృమూర్తి తో కలిసి మాట్లాడానికి ప్రయాణిస్తే సిఆర్పిఎఫ్ పోలీసులు అడ్డుకున్నారని ఆరోపించారు. ఇండియా గేటు దగ్గర నిరసన తెలిపిన బాధితులను పోలీసులు బలవంతంగా ఇడ్చుకెళ్ళి, దౌర్జన్యపూరితంగా వ్యవహరించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఇప్పటికే బాధితురాలు, ఆమె కుటుంబ సభ్యులు వేధింపులను ఎదుర్కొంటూనే ఉన్నారని వివరించారు. ఆర్థిక బలం, అధికార బలం ఉన్న ఆధిపత్య వర్గాలను అధికార యంత్రాంగం రక్షిస్తుందని ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ పాలనలో గుజరాత్ అల్లర్లలో అత్యాచారానికి, హత్యలకు పాల్పడిన వారికి క్షమాభిక్ష పెట్టి ఊరేగించిన విషయం యావత్తు ప్రపంచానికి తెలిసిందేనని అన్నారు. ఇదే వైఖరిని ఢిల్లీ హైకోర్టు తీసుకుందని చెప్పారు. ఢిల్లీ హైకోర్టు తీర్పునిచ్చి బాధితురాలు ఆత్మస్థైర్యం కోల్పోయేలాగా, రక్షణ లేని స్థితికి నెట్టివేసిందని తెలిపారు. ఇలాంటి తీర్పులతో మహిళలపై అత్యాచారాలకు పాల్పడే నేరస్థులను న్యాయస్థానాలు పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని అనుమానం వ్యక్తం చేశారు. ఈ ధోరణి అత్యంత ప్రమాదకరమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల మనుగడను న్యాయస్థానం తీర్పు ప్రశ్నార్థకంగా చేస్తుందని అన్నారు. భారత రాజ్యాంగం మహిళలకు ఇచ్చిన హక్కులను కాల రాయబడుతున్నాయని చెప్పారు. ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ముక్తకండంతో ఖండించి నేరస్తుడికి ఇచ్చిన బెల్ ను తిరస్కరించేంతవరకు ఉద్యమించాలని కోరారు. బాధితుల పట్ల ప్రభుత్వ యంత్రాంగం దౌర్జనపూరితంగా వ్యవహరించడాన్ని ఆమె తప్పు పట్టారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా నిలబడి, ఉద్యమాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మందనపల్లి ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, నాయకురాలు కొంగరి ప్రమీల, కొమ్మిడి లత, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ పేరును సంక్షేమ పథకాల నుండి తొలగిస్తే, ప్రజల హృదయాలనుండి తొలగించలేరు









### ప్రభుత్వ విప్ బీర్ల...

**ఆలేరు డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** భారతదేశంలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నాటి యుపిఏ ప్రభుత్వం తీసుకువచ్చిన మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరుని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొలగిస్తుందేమో తప్ప, దేశ ప్రజల హృదయాలనుండి మాత్రం తొలగించలేదని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ 141 ఆవిర్భావ వేడుకల సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు గల కాంగ్రెస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు పట్టణంలోని గాంధీ స్మారక విగ్రహం ముందు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒంటెద్దు పోకడలకు నిరసనగా నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశంలోనే అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఎంతగానో దోహద పడిందని గుర్తు చేశారు. దేశంలో గాంధీ పేరును ప్రజల నుండి దూరం చేసేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఈ సందర్భంగా తప్పి కొట్టారు. దేశంలో కులం, మతం పేరుతో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం దేశ స్వాతంత్రం కోసం సర్వం త్యాగం చేసిన గాంధీ కుటుంబాన్ని ప్రజలలో అభాస్పాలు చేసేందుకు కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ప్రపంచ దేశాలలోనే భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు గాంధీ కుటుంబం చేసిన కృషి, త్యాగం ఈ దేశ ప్రజల హృదయాలలో నిరంతరం ఉంటుందని అన్నారు. మోడీ ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తున్నారని అక్కస్సుతో నరేంద్ర మోడీ ప్రభుత్వం గాంధీ కుటుంబాన్ని అనేక ఇబ్బందులకు గురిచేస్తూ, స్వయం ప్రతిపత్తి గల సంస్థలను తన అదుపులో పెట్టుకొని నిరూపణ లేని ఆరోపణలతో ఇబ్బందులకు గురిచేస్తూ, దేశంలో ప్రతిపక్షాలు లేకుండా చేయాలనే కుట్రలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశ ఆర్థిక పరిస్థితి దిగజారిపోతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పుతూ, భవిష్యత్తు తరాలకు ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ రంగ సంస్థలు లేకుండా చేస్తున్నారని వివరించారు. దేశంలోని అనేక రాజ్యాంగబద్ధ సంస్థలలో సంఘపరివారశక్తులను నింపి, దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం పాటుపడుతున్న వ్యక్తులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ, తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకు మతం ముసుగు తగిలించుకున్నారని ఆరోపించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, ప్రజలలో చైతన్యం తీసుకువచ్చి, రానున్న ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పేందుకు పార్టీ శ్రేణులు కంకణ బత్తులై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు ఈరసారపు యాదగిరి గౌడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, జిల్లా ఎంపీటీసీల ఫోరం తాజా మాజీ ఉపాధ్యక్షులు ఆరే ప్రశాంత్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండ్రాజు వెంకటేశ్వరరాజు, పట్టణ అధ్యక్షులు ఎంఎ ఏజాజ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నేతలు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి మహాత్మా గాంధీ స్మారక విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నినాదాలు చేశారు.

## పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సంకాలను పెంచే యువచనలో కేంద్ర ప్రభుత్వం



**ఆలేరు డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** దేశంలో పొగాకు ఉత్పత్తుల వినియోగాన్ని తగ్గించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సంకాలను గానియంగా పెంచాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు నూతనంగా తీసుకువచ్చిన బిల్లు ప్రకారం ప్రస్తుతం సుమారు 18 రూపాయల లభిస్తున్న ఒక సిగరెట్ ధర భవిష్యత్తులో 70 నుండి 72 రూపాయలకు చేరుకునే అవకాశం ఉందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం ప్రజలను ధూమపానం మానేయడానికి ప్రోత్సహిస్తుందని ప్రభుత్వం ఆశిస్తుంది. ఈ అంశంపై సామాజిక మాధ్యమాలలో ప్రభుత్వ అనుకూల, వ్యతిరేక విధానాలపై జోరుగా చర్చలు సాగుతున్నాయి....

## మృతురాలి పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన క్యామ



**వనస్థలిపురం డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వనస్థలిపురం మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డిమాతృ మూర్తి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం ఆదివారం నాడు రాజశేఖర్ రెడ్డి నివాసానికి వెళ్లి, ఆయన మాతృమూర్తి పార్థివ దేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రాజశేఖర్ రెడ్డి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి, ఎంపీలను శాలువాలతో సన్మానించిన కాంగ్రెస్ నాయకులు







**భువనగిరి డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలోని పలు కార్యక్రమాలలో పాల్గొనడానికి వెళుతున్న రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలను ఆదివారం నాడు జాతీయ రహదారి 163 పై కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోత్నాక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, మహమ్మద్ అతహార్, పడిగెల ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు....

## నూతన అక్రిడేషన్ల జారీలో జీవో నెంబర్ 252ను సవరించి, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి



**ఆలేరు డిసెంబర్ 28.(అఖండభూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని వర్కింగ్ జర్నలిస్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 252ను సవరించి, తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్ పాషా డిమాండ్ చేశారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో జరిగిన యూనియన్ సభ్యుల సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ప్రభుత్వం నూతన అక్కడే సంఘ కోసం జారీ చేసిన జీవో నెంబర్ 252 ను తక్షణమే సవరించి, అర్హులైన జర్నలిస్టులందరికీ అగ్రేషన్ కార్డు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం కోసం వెళితే హెల్త్ కార్డులు పనిచేయడం లేదని అన్నారు. వెంటనే జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించి, గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ జర్నలిస్టు యూనియన్ ఆధ్వర్యంలో పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వహక అధ్యక్షులు బోడ నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంగరి శివకుమార్, మండల అధ్యక్షులు కూళ్ల సిద్ధులు, నాయకులు శనిగరం శ్రీనివాస్, జహంగీర్, తదితరులు పాల్గొన్నారు....

# ప్రభుత్వ క్రిస్మస్ సంబరాలు.. క్రిస్టియన్ భక్తులకు చేరువయ్యేనా..!

## ప్రభుత్వ క్రిస్మస్ సంబరాల ఆలస్యానికి (నిర్లక్ష్యానికి) కారణం ఎవరు?

## నిర్లక్ష్యానికి గురవుతున్న క్రైస్తవ సమాజం..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని క్రిస్టియన్ సోదరులు ఆనంద సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ నియోజకవర్గానికి రెండు లక్షల రూపాయలు క్రిస్మస్ ఫీస్ట్ కొరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. యేసుక్రీస్తు బోధన స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందని బాహాటంగా రైల్వే స్టేడియం వేదికగా తెలియజేస్తున్నప్పటికిని కామారెడ్డి నియోజకవర్గంలో అలాంటి సందడి గాని పండగ వాతావరణం గాని కనిపించ లేదు. ప్రభుత్వం క్రిస్మస్ పండగను జరపడము అది మైనార్టీల హక్కు అని స్వయాన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. మైనార్టీల హక్కులను కాలు రాస్తుంది ఎవరు? అనే ప్రశ్న క్రైస్తవ సమాజంలో మెదులుతుంది. కారణం ఏమిటంటే? నియోజకవర్గ పరిస్థితుల్లో కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే బీజేపీ పార్టీకి చెందిన కాటిపల్లి వెంకటరమణారెడ్డి ని కామారెడ్డి నియోజకవర్గ ప్రజలు వినూత్నంగా గెలిపించారు. కాంగ్రెస్ పార్టీ నుండి మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రభుత్వ సలహాదారుగా క్యాబినెట్ హెూదా కలిగిన పదవిలో పనిచేస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ నుండి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ పార్టీ ప్రతినిధిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో నియోజకవర్గంలో ప్రభుత్వ క్రిస్మస్ జరపడానికి ఎవరిని సంప్రదించాలో తెలియక క్రైస్తవ నాయకులు సతమతమవుతున్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఎన్నుకోబడిన సిసిఓసి కమిటీ నియామకానికి విలువ లేకుండా పోతుంది. ఎమ్మెల్యే ఒక పార్టీకి చెందిన నాయకుడు, ప్రభుత్వ సలహాదారు గా అధికార పార్టీకి చెందిన నాయకుడు ఉన్నప్పటికి క్రిస్మస్ పండగ ప్రభుత్వం బాహాటంగా జరుపుతున్న దానిని సరైన క్రమములో ఎటు తేల్చుకోలేక నిర్వహించలేకపోతున్నా వైనం స్పష్టంగా కనిపిస్తుంది. ఇది అధికారులకు ఇబ్బందికరంగా క్రైస్తవ కమ్యూనిటీకి బాధాకరంగా ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం సీసీఓసి కమిటీకి ఏర్పాటు కీలకం అయింది. ప్రభుత్వం నియమ నిబంధన ప్రకారం క్రిస్మస్ సంబరాలు సిసిఓసి కమిటీ ద్వారా జరపాలని అధికారులు ఆలోచించేస్తే, క్రైస్తవ కమ్యూనిటీ పెద్దలు అనైక్యత అవగాహన లోపం, సిసిఓసి కమిటీకి తిలోదకాలు ఇచ్చి నాయకుల సమన్వయ లోపంతో, ఒక నాయకుడు వస్తే ఇంకో నాయకుడు రాకపోవడం అనే దానిపై క్రైస్తవ సమాజం ఇబ్బందులు పడుతున్నారు. ఇది ఎవరి సమన్వయ లోపంతో ఇలా జాప్యం జరుగుతుంది అనేది క్రైస్తవ లోకంలో సందిగ్ధములో ఉన్న ప్రశ్న.



**...క్రైస్తవ్యం పై చిన్న చూపా:**

**..అధికారులను అలసత్వమా..?**

ఈ ప్రశ్నకు ప్రభుత్వము సరియైన సమాధానమిస్తుందని ఆశిద్దాం. ఒకవేళ క్రైస్తవ కమ్యూనిటీ ఐక్యతలోపమా? అధికారుల పర్యవేక్షణలోపమా? నాయకుల సమన్వయ లోపమా? క్రైస్తవ కమ్యూనిటీ పెద్దల ఐక్యమత్య అవగాహన లోపమా?,అనేది అర్థం కాక నియోజకవర్గ క్రైస్తవ సోదరులు తలలు పట్టుకుంటున్నారు. క్రిస్మస్ సంబరాలు ప్రతి గ్రామంలో వ్యక్తిగతంగా, ప్రతి చర్చ్ లో క్రిస్మస్ పండగ జరుపుకున్న తర్వాత ఆలస్యంగా ప్రభుత్వం క్రిస్మస్ జరగడంపై ఆంతర్యం ఏమిటి? అనే కోణం క్రైస్తవ సోదరుల నుంచి వినిపిస్తుంది. తూతూ మంత్రంగా జరుపుతున్న ఈ క్రిస్మస్ సంబరాలపై ఎవరి లక్ష్యం ఉంది. ప్రభుత్వ నిధులు కాజేయదానికేనా..? ఈ నిధులు మిగులు ఎవరి పాలు..? మిగిలిన నిధులపై ఎవరి వాటా ఎంత..? ఈ నియోజకవర్గంలో ఇంత ఆలస్యంగా జరగడం పై ఆంతర్యం ఏమిటి..? అని నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఆశ్చర్యం వ్యక్తం చేస్తుంది. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్రస్థాయి అధికారులు, జిల్లాస్థాయి అధికారులు స్పందించాలని కామారెడ్డి నియోజకవర్గ క్రైస్తవ సమాజం కోరుకుంటుంది.

# దోమకొండలో ఊర పండుగ నిర్వహణకు కుల సంఘాల అభిప్రాయ సేకరణ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఫిబ్రవరిలో కామారెడ్డి జిల్లా దోమకొండలో ఊర పండుగను ఘనంగా నిర్వహించాలని ఆయా కుల సంఘాల సమావేశం లో నిర్ణయించింది. గ్రామ సర్పంచ్ అయిరేని నర్సయ్య ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక శ్రీ చాముండేశ్వరి మందిరంలో జరిగిన సకల జనుల కుల సంఘాల ప్రతినిధుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. ఇందు కోసం అయ్యే ఖర్చును సర్పంచ్ ,గ్రామ కుల సంఘాలు సమానంగా భరించేందుకు తీర్మానించారు. ఈ విషయంపై ఊర పండగ నిర్వహణపై మరోసారి వచ్చే ఆదివారం అన్ని కుల సంఘాల సమావేశంలో పూర్తిస్థాయిలో నిర్ణయించుకుంటామని నిర్మానించారు.ఊర పండుగ ఊరందరు కలిసి జరుపుకునే వేడుక.గ్రామ దేవతలను పూజించి వారి ఆశీర్వాదంతో అందరూ సుఖ సంతోషాలతో వెల్లివిరియలని కోరుకునే ఈ పండగ ప్రాధాన్యత.గ్రామానికి అరిష్టాలు తొలిగి ,మేలు జరగాలని కోరుకుంటూ ఈ ఉత్సవాన్ని ఐదురోజులు ఘనంగా నిర్వహించేందుకు సలహాలు చేయడానికి శ్రీకారం చుట్టాలని అన్నారు.దీనిలో జాతరలు,ఊరేగింపులు గ్రామ దేవతలకు నివేదనలు ఉంటాయి..పోతురాజు వేషాలుంటాయి.సామూహిక భక్తి ఐక్యతకు ఇది ప్రతీకగా నిలుస్తుంది.గ్రామదేవతలైన పోచమ్మ, నల్ల పోచమ్మ, ,పోలేరమ్మ, మైసమ్మ,, సారలమ్మ, ఊరడమ్మ. తదితర దేవతలను తమ తమ సంస్కృతి మేరకు ఆరాధిస్తారు.గ్రామ శ్రేయస్సును ఏక కంఠంతో కోరుకుంటారు.పచ్చదనం,పంటలు బాగా పండి ఆయురారోగ్యాలతో విలసిల్లాలని కోరుతారు. నిర్వహణ బాధ్యతలను గ్రామస్తులందరూ తీసుకుంటారు.ఇది గ్రామస్తులందరినీ ఏకం చేస్తుంది.ఊరేగింపులు,కొలువులు, పోతురాజు వేషాలు, బోనాలు వంటివి తీయడం జరుగుతుంది. ఈ సందర్భంలో ముఖ్యమైన అంశాలు.ఇది కేవలం పూజ మాత్రమే కాదు. గ్రామ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తుంది.సామాజిక సంవాదాలను బలోపేతం చేసేదని ప్రముఖ సామాజిక జానపద సంస్కృతీ పరిశోధకులు,గ్రామ పురోహితులు ఎస్.వెంకటేశ్వర శర్మ తెలిపారు.దోమకొండ గ్రామ సంస్కృతి సంప్రదాయాలను నేటితరానికి తెలిపేందుకు ఉపకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐరేని నరసయ్య, ఆయా కుల సంఘాల ప్రతినిధులు, ఆయా పార్టీల నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమ్మ పెంచిన క్రమశిక్షణే మా ఉన్నతికి మార్గం,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు

**ఆలమూరు, డిసెంబర్ 28(అఖండ భూమి న్యూస్):**? ఆలమూరులో ఘనంగా మాతృమూర్తి చల్లా మునీశ్వరమ్మ ప్రథమ వర్ధంతి. భక్తిశ్రద్ధలతో నివాళులర్పించిన చల్లా బ్రదర్స్,బంధుమిత్రులు, ప్రముఖులు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం స్థానిక మండల కేంద్రమైన ఆలమూరులో మాతృమూర్తి, దివంగత చల్లా మునీశ్వరమ్మ ప్రథమ వర్ధంతి కార్యక్రమం ఆదివారం అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ప్రముఖ పారిశ్రామికవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, అంబేద్కర్ కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,సేవా ప్రతులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు స్వగృహం వద్ద జరిగిన ఈ వేడుకలో పలువురు ప్రముఖులు పాల్గొని మునీశ్వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.?ఈ కార్యక్రమానికి పాస్టర్ రివరెండ్ డాక్టర్ ఎన్.వి. రావు అధ్యక్షత వహించి వాక్య సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో తల్లి పాత్ర అమోఘమని, మునీశ్వరమ్మ భక్తి మార్గంలో నడుస్తూ తన కుటుంబాన్ని క్రమశిక్షణతో నడిపించిన తీరు ఆదర్శనీయమని పేర్కొన్నారు.?అనంతరం తల్లి జ్ఞాపకాలను నెమరవేసుకుంటూ డాక్టర్ ప్రభాకర్ రావు భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజు సమాజంలో గౌరవప్రదమైన స్థితిలో ఉన్నామంటే దానికి కారణం అమ్మ నేర్పిన నైతిక విలువలేనని ఆయన కొనియాడారు. "మా అమ్మ మమ్మల్ని ఎంతో క్రమశిక్షణతో పెంచి పెద్ద చేశారు,అని జీవితంలో నేను ఎన్ని శిఖరాలు అధిరోహించినా, ఎన్ని పురస్కారాలు అందుకున్నా వాటన్నింటికీ మూలం మా అమ్మ పాదధూళే" అని డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు అత్యంత భావోద్వేగంతో కొనియాడారు.అమ్మ అంటే కేవలం జన్మనిచ్చిన దేవత మాత్రమే కాదు, మా నడకను, నడవడికను తీర్చిదిద్దిన శిల్పి. ఈ రోజు నేను సమాజంలో ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్నానంటే, అది ఆమె నేర్పిన క్రమశిక్షణ, నైతిక విలువల ఫలితమే. కష్టకాలంలో కూడా ధైర్యాన్ని కోల్పోకుండా, ఎలా బ్రతకాలో అమ్మే మాకు నేర్పింది. మా ప్రతి విజయం వెనుక ఆమె నిశ్శబ్ద పోరాటం, అంతులేని త్యాగం దాగి ఉన్నాయి" అని ఆయన భావోద్వేగంతో తెలిపారు.?ఈ వర్ధంతి వేడుకలో మాజీ శాసనసభ్యులు, అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి,వైసీపీ రాష్ట్ర నాయకులు కర్రి నాగిరెడ్డి, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు,తెలుగుదేశం సీనియర్ నాయకులు అంబేద్కర్ కోసం జిల్లా రైతు ప్రధాన కార్యదర్శి ఆకుల రామకృష్ణ, మండపేట పట్టణ చైర్పర్సన్ పతివాడ దుర్గరాణి, జనసేన పార్టీ రాష్ట్ర నాయకురాలు దార్లపూడి క్రాంతి,బిజెపి ప్రెసిడెంట్ సంపతి కనకేశ్వర రావు,తమ్మన శ్రీను,ఈదల సత్తిబాబు,వాడపల్లి దేవస్థానం డైరెక్టర్ సలాది నాగేశ్వరరావు,వైస్ ఎంపీపీ దుర్గ భవాని, ధర్నాల రామకృష్ణ, నైనాలా హరిచంద్ర ప్రసాద్,కొత్తపేట ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్,జనసేన నాయకులు సలాది రామకృష్ణ,జనసేన నాయకులు కొత్తపల్లి నగేష్, వైస్ చైర్మన్ కేతా రాంబాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరావు,మాజీ సర్పంచ్ ఎరుబండి ధర్మరాజు, వైసీపీ



రాష్ట్ర నాయకులు నెక్కంటి బుజ్జి,రాజమండ్రి ఆడిషనల్ ఎస్పీ మురళి కృష్ణ, రిటైర్డ్ ఎడిషనల్ ఎస్పీ పసుపులేటి రామారావు, రిటైర్డ్ డిఎస్పీ చిలక రామారావు, రిటైర్డ్ ఎస్పీ పిట్టా సోమశేఖర్, సీఐ దొరరాజు, సీఐ శేఖర్ బాబు, డిఎస్పీ సుంకర మురళీమోహన్,కొత్తపేట నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు,ఆలమూరు మండల నాయకులు , గ్రామ ప్రముఖులు,ప్రజాప్రతినిధులు,అధికారులు,దైవ సేవకులు,కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వచ్చిన అతిథులందరికీ చల్లా బ్రదర్స్ కుటుంబం తరపున చక్కని విందు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమనికి కష్టపడి సహకారం అందించిన ప్రతి ఒక్కరికి, చల్లా ఫాలోవర్స్ కు,డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, చల్లా నానాజీ, చల్లా భూషణం కుటుంబం తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు.





**అమలాపురం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా . అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలో ఎమ్మెల్యే ఆనందరావు గారి క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారు పంపిణీ చేసారు. 57 మంది లబ్ధిదారులకు 33 లక్షల 50 వేల రూపాయల చెక్కును అందజేశారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇప్పటికీ 457 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 34 లక్షల రూపాయల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. అనారోగ్య సమస్యలతో వైద్యం పొంది ఆర్థికంగా భారం పడిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు గారు, ఈ విధంగా ఆర్థికంగా అండగా నిలవడం లబ్ధిదారులకు ప్రాణదాత వంటివారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, %ఱజమీ% చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ కడలి వెంకటేశ్వరరావు, కంకటల రామం, జనసేన నాయకులు కల్వకోలను తాతాజీ, యెడిద శ్రీను, పెచ్చెట్టి విజయలక్ష్మి, అరిగేలా నానాజీ, నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు గోలకోటి చిన్న, నియోజకవర్గ %ాజ% సెల్ అధ్యక్షులు ఈతకోట నాగేశ్వరరావు, పచ్చిమాల ఏడుకొండలు, కర్రి రామస్వామి, అయితాబత్తుల అజయ్ సింగ్, పలచోళ్ళ పద్మనాభం, బండారు వెంకన్న బాబు, పోతుల బుజ్జి, కైరం రాము, మొయిల శివ, ముత్తబత్తుల రమణ, జంపన వర్మ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**యర్రగొండపాలెం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ స్థానిక మదర్ తెరిసా కళాశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు బి.వెంకటేశ్వర్లు నాయక్,రాష్ట్ర యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి కాంతారావు నాయక్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి రాములు నాయక్ ల చేతుల మీదుగా నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 మల్లు నాయక్, బాలాజీ నాయక్,సేవ్యా నాయక్, మంత్రు నాయక్, ఏసా నాయక్, కృష్ణమూర్తి,తిరుపతి నాయక్, రవి నాయక్, బాలు నాయక్, బద్దు నాయక్, రాములు నాయక్, మల్లికార్జున,వెంకటేశ్వర్లు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ లో మహాత్మా గాంధీ పేరు మార్పులకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..!

## ఈజీఎస్ లో మహాత్ముని పేరు మార్చాలని అనుకోవడం సిగ్గుచేటు..

## దోమకొండ గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ భారీ ధర్నా..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధీ డిసెంబర్ 28 (అకాండ భూమి న్యూస్):** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం పేరులో జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించాలని కోవడం దోమకొండ గాంధీ చౌక్ వద్ద ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం పేరు తొలగించాలని నిర్ణయంపై దానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ధర్నా నిర్వహించి బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై నల్ల బ్యాడ్జీలను పెట్టుకొని వినూత్న తరహాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వం మహాత్ముని పేరు తొలగించకుండా ఉపాధి హామీ పనులను నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అనంతరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల గౌడ్ ,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆబ్రబోయిన స్వామి, దోమకొండ సర్పంచ్ ఐరేని నరసయ్య, అండెం శంకర్ రెడ్డి,రావులపల్లి నర్సారెడ్డి, నల్లపు శ్రీనివాస్ తాటిపల్లి శ్రీకాంత్, సీతారాం మధు ముదిరాజ్, కదిరే గోపాల్ రెడ్డి, పన్యాల నాగరాజు రెడ్డి, షమ్మీ,, సాహెబ్ గారి రాజు,పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, నహీం, గోసాల్పల్లి నర్సింలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను ఘనంగా సత్కరించిన ఏలేశ్వరం ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి, కౌన్సిలర్ బదిరెడ్డి గోపి, మండల టిడిపి అధ్యక్షులు జ్యోతుల పెద్దబాబు



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏలేశ్వరం మండలం ప్రజా పరిషత్ అధ్యక్షులు గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) ఆధ్వర్యంలో ఏలేశ్వరం నగర పంచాయతీ కౌన్సిలర్ బదిరెడ్డి గోపి, ఏలేశ్వరం మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల పెదబాబు, ఏలేశ్వరం నగర టిడిపి అధ్యక్షులు ముది నారాయణస్వామి తదితరులు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ మా అభిమాన యువనేత జ్యోతుల నవీన్ ను రెండవసారి టిడిపి అధ్యక్షుడిగా అధిష్టానం నియమించడంతో వారిని ఆదివారం ఏలేశ్వరం మండలం టిడిపి నాయకులు అందరం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని వారి నాయకత్వంలో జిల్లా తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం చేసి రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు 2029 ఎన్నికల నాటికి మళ్ళీ కూటమి ప్రభుత్వం విజయం సాధించడానికి పనిచేస్తామని తెలియజేశారు.

# జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గం టిఎన్టిఈసి అధ్యక్షులు పసుమర్తి కృష్ణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా రెండోసారి నియమితులైన జ్యోతుల నవీన్ ను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గంపేట నియోజకవర్గం టిఎన్టియుసి అధ్యక్షులు పసుమర్తి కృష్ణ, గండేపల్లి సొసైటీ డైరెక్టర్ గొల్లపల్లి అన్నవరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అభిమాన యువ నాయకుడు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా రెండవసారి నియమితులైన శుభ సందర్భంగా వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేశామని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తూ అభివృద్ధి సంక్షేమం రెండు సమపాలుగా అందిస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు, రైతులకు సాగునీరు, యువతకు ఉద్యోగ అవకాశాలు, విద్యార్థులకు విద్య అవకాశాలు మెరుగైన విద్యా వైద్యం అందిస్తూ అన్ని రంగాల్లో జగ్గంపేట నియోజకవర్గం వారిని ఈ సందర్భంగా అభినందిస్తున్నామని వారు తెలియజేశారు.

# ప్రజల జీవితాల్లో మార్పే లక్ష్యం కాంగ్రెస్ .!!

## కుక్కునూరు లో ఘనంగా కాంగ్రెస్ 141వ సంవత్సర వేడుకలు..!









**డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 సంవత్సరాల ఘన చరిత్రను పూర్తి చేసుకొని 141వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గంలో కాంగ్రెస్ శ్రేణులు ఉత్సాహంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు అను గోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ రాజకీయాల్లో ప్రజల పక్షాన నిలబడి, రాజకీయాలకు అతీతంగా సామాన్య ప్రజల జీవిత విధానాన్ని మెరుగుపరిచే పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని స్పష్టం చేశారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన పార్టీగా, రాజ్యాంగ విలువలను కాపాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. బీసీ సెల్ కార్యదర్శి బాణాల వీరాచారి నేటి పరిస్థితుల్లో దేశాన్ని సరైన దిశలో నడిపించాలంటే కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం అనివార్యమని ఆయన పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలపై పోరాటమే కాంగ్రెస్ పార్టీ అసలైన అజెండా అని, సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికత వంటి మూల విలువలను కాపాడుతూ ముందుకు సాగుతామని అన్నారు. పోలవరం నియోజకవర్గంలో పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలపరిచేందుకు కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కోమల రాంబాబు %ాఎ% అధ్యక్షులు గాడిద మధు డాసరి శ్రీను కండె వెంకట రావు కొమల్ల నవీన్ కొమల్ల గనేష్ రమచంద్రమ్ అనుగోజు వీరబద్ర చారి బాణాల సత్ణరయన చారి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు.

# స్వామి మద్దిలేటి స్వామి ఆలయానికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కోట్ల..



**డోన్ ప్రతినిధి, డిసెంబర్ 28 ( అఖండభూమి న్యూస్ ):** ముక్కోటి ఏకాదశి మహొత్స వాలను పురస్కరిం చుకొని బేతంచెర్ల మండలంలోని ఆర్.ఎస్. రంగాపురం గ్రామ శివారులో ఉన్న ప్రసిద్ధ వైష్ణవ పుణ్యక్షేత్రం శ్రీ ఘన మద్దిలేటి స్వామి దేవస్థానంలో వైభవంగా నిర్వహించిన ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి భక్తిశ్రద్ధలతో పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై ఆలయ అధికారులతో చర్చించారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఎమ్మెల్యే ప్రార్థించారు.

# అయ్యప్ప స్వామి నిత్యాన్న దానానికి రూ-4,44,444/- విరాళం



**డోన్ ప్రతినిధి, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్థానిక తత్వమసి అయ్యప్ప ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి పట్టణానికి చెందిన కోరి తిమ్మక్క కుమారులు పెద్ద ఆంజనేయులు, చిన్న ఆంజనేయులు ఆదివారం 4,44,444/-విరాళంగా అందజేశారు. నిత్య అన్నదాన పథకానికి విరాళం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు..దాతల కుటుంబానికి ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతలను ఘనంగా సత్కరించారు. అన్న ప్రసాద వితరణకు ముందుకు రావడం గొప్ప విషయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వాములు, భక్తులు తదితరులు ఉన్నారు...

# తెలుగుదేశం పార్టీకికార్యకర్తలే పార్టీకి అధినేతలు ఎమ్మెల్యే బుడ్డా






**వేల్పనూరు,శ్రీశైలం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం నియోజకవర్గం వేల్పనూరులో కార్యకర్తలే తెలుగుదేశం పార్టీకి అధినేతలు అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆదివారం వేల్పనూరు లో ఉత్తమ కార్యకర్తల సమన్వయ సమావేశం నిర్వహించి అనంతరం. రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు సారధ్యంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం గత 18,నెలల్లో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి ప్రజల్లోకి మరింతగా వెళ్లాలని పేర్కొన్నారు.,కార్యకర్తల సంక్షేమం కోసం పార్టీ చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించి, పార్టీ కార్యక్రమాలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన వారిని ఉత్తమ కార్యకర్తలుగా అభినందించి, ఉత్తమ కార్య కర్తల అవార్డులతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వారిని సత్కరించారు. అభివృద్ధిని విస్మరించి, శవరాజకీయలు చేయడం వైసీపీకి వెన్నతో పెట్టిన విద్యన్నారు. వైయస్ జగన్ ఏనాడూ సొంత కార్యకర్తలను పట్టించుకోలేదన్నారు. కార్యకర్తే అధినేత లుప్రకటించిన పార్టీ తెలుగు దేశం మాత్రమేనని కుండ బద్దలు కొట్టారు. వైసీపీ ఫేక్ ప్రచారాలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని . కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా పార్టీకి సేవ చేసిన వారిని కార్యకర్తలనిపార్టీ శ్రేణులను ఈ సందర్భంగా ఆయన, కోరారు.,,

## సాంఘిక సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహం -మద్దాల వారి పేట కు పదివేల రూపాయలు విలువైన ఫ్యాన్లు అందించిన ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఎస్/ 16 .




**అమలాపురం (అఖండ భూమి న్యూస్)** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం లో మద్దాల వారి పేట నందుగల కళాశాల విద్యార్థుల హాస్టల్ నకు ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం(ఎస్ /16) పదివేల రూపాయల విలువ గల పేర్లను బహుకరించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు భక్తులను కుల రాజు గారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న డి సి డి ఓ ఎం ఈ కే భీమారావు గారు పాల్గొని విద్యార్థులకు చదువు పట్ల ప్రేరణ కలిగించారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అన్నారు. సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ నాగారపు వెంకటేశ్వరరావు జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ బాబు, నేరేడుమిల్లి సత్యనారాయణ, సాధనాల సత్యనారాయణ, కే కళ్యాణ్ బాబు, గెడ్డం ప్రదీప్, పరమట నాని, గూటంసాయి, మాకే సిద్దు, దాసరి బాబురావు, ఈశ్వరి బాయి, రమణ, హాస్టల్ వార్డెన్ బి. ఎం. వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ వైద్య విభాగం.. ప్రజారోగ్యరక్షణకు మరిన్ని సేవలందించాలి : ప్రత్తిపాటి

టీడీపీ వైద్య విభాగం (డాక్టర్స్ సెల్), ప్రభుత్వ, పార్టీ వైద్యసేవల్లో తమవంతు సేవలందించాలి.

ప్రజారోగ్య రక్షణకు ప్రభుత్వం చేస్తున్న కృషిపై విస్తృత ప్రచారం చేయండి.

టీడీపీ డాక్టర్స్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన మాజీమంత్రి.




**చిలకలూరిపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ప్రజారోగ్య పరిరక్షణకోసం చంద్రబాబు నాయకత్వంలోని కూటమిప్రభుత్వం చేస్తున్న విశేష కృషిని, పేదలకు అందిస్తున్న వైద్యసేవల్ని మరింత విస్తృతం చేయడంలో టీడీపీ వైద్య విభాగం కీలక పాత్ర పోషించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. ఆదివారం ఆయన పట్టణంలోని తూర్పు మాలపల్లెలోని చంద్రమౌళి పార్క్ నందు టీడీపీ డాక్టర్స్ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ప్రజలను, వైద్యసిబ్బందిని ఉద్దేశించి ప్రసంగించారు. కంటి సంబంధిత సమస్యలతో పాటు.. గుండె, కేన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు అందజేయడానికి ముందుకొచ్చిన వైద్యుల్ని, ఆసుపత్రుల యాజమాన్యాల్ని ప్రత్తిపాటి ప్రత్యేకంగా అభినందించారు. కిడ్నీ సంబంధిత సమస్యలు, పలు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే పేద, మధ్యతరగతి వర్గాల ముంగిటకే వైద్యసేవలు చేరేలా టీడీపీ డాక్టర్స్ సెల్ కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికే ప్రజారోగ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి, అన్నివిధాలా సేవలందిస్తోందని, వైద్యారోగ్యశాఖతో సమన్వయం చేసుకుంటూ, పార్టీ వైద్య విభాగం కూడా ప్రజాసేవలో పాలుపంచుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రజారోగ్య రక్షణకోసం ప్రభుత్వం చేస్తున్న కృషి, వెచ్చిస్తున్న ఖర్చు...కల్పిస్తున్న సౌకర్యాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు పిల్లి లెనిన్ , గెరా రాము, వైద్యుల విభాగం ప్రతినిధులు గల్లా మురళీకృష్ణ, కొండిబోయిన శ్రీనివాస్ రావు, సాతులూరి రాజేశ్వరి, ఖలీఫా, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు.



**అల్లవరం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రం అల్లవరం గ్రామంలో 2 విలేజ్ హెల్త్ క్లినిక్ ల నిర్మాణం కోసం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం పట్ల కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు.అందుకే ప్రతి ఒక్కరికీ వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, అమూడ చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, బందిగుప్తాపు సత్తిబాబు, నడింపల్లి సుబ్రమణ్యం రాజు, వేగిరాజు వెంకటరాజు, జనసేన నాయకులు కంకిపాటి గోపి, కంకిపాటి వీరబాబు, పచ్చిమాల ఏడుకొండలు, ముత్యాల బాబీ, బొక్క ప్రసాద్, చిట్టినిడి దానయ్య నాయుడు, కొల్లు విష్ణు మూర్తి, నాతి లెనిన్ బాబు, నాగరజు,రాసురి రాంబాబు, గుబ్బల చిన్నబాబు , సుంకర సాయి మరియ తదితరులు పాల్గొన్నారు.

# అంకితభావం...క్రమశిక్షణతో విద్యార్థుల్ని తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయిని విజయభారతి : ప్రత్తిపాటి

విద్యార్థులతో పాటు, విద్యారంగానికి మేలు జరగాలంటే.

కూటమిప్రభుత్వంతోనే సాధ్యం

సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

కల్పించాలన్న లోకేశ్ నిర్ణయం చాలా గొప్పది.

శ్రీమతి విజయభారతి పదవీవిరమణ విద్యార్థులతో

పాటు.. తనకు అసంతృప్తినిచ్చింది.

యడ్లపాడు జిల్లాపరిషత్ బాలికల ఉన్నతపాఠశాల

ప్రధానోపాధ్యాయిని పదవీ విరమణ వేడుకలో

మాజీమంత్రి ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్ ):** విద్యార్థినీ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు.. సత్ప్రవర్తన, క్రమశిక్షణతో తీర్చిదిద్ది, వారిలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం అతి కొద్దిమంది ఉపాధ్యాయులే చేస్తారని, అలాంటి వారిలో శ్రీమతి విజయభారతి ఒకరని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. యడ్లపాడు జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలైన శ్రీమతి ఘంటశాల విజయభారతి పదవీ విరమణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి.. విద్యార్థులు, గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. నియోజకవర్గంలో మంచి ఉపాధ్యాయురాలిగా.. ప్రధానోపాధ్యాయురాలిగా ఉత్తమ పనితీరు కనబరిచిన శ్రీమతి ఘంటశాల విజయభారతి పదవీ విరమణ విద్యార్థులతో పాటు. తనకు అసంతృప్తిగానే ఉందని ప్రత్తిపాటి చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణతో పాటు, విధి నిర్వహణలో క్రమశిక్షణ, నిబద్ధతతో విజయభారతి పనిచేశారన్నారు. విజయభారతి దంపతులు ఇద్దరూ ప్రభుత్వం తమకు అప్పగించిన బాధ్యతల్ని సమర్థవంతంగా నిర్వహించి పేరు ప్రఖ్యాతులు పొందారన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా మూడోసారి ఎంపికైన గాదె శ్రీనివాసుల నాయుడు వంటి వారు, విద్యారంగ పురోగతికి విశేష కృషి చేస్తున్నారని ప్రత్తిపాటి ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆప్తులు, మంత్రి లోకేశ్ కు సన్నిహితులైన శ్రీనివాస్ నాయుడు రాష్ట్ర విద్యారంగ ప్రగతికి సుదీర్ఘకాలం తనవంతు సేవలు అందించాలన్నారు. కూటమిప్రభుత్వం సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే విద్యారంగంతో.. ఉపాధ్యాయుల సమస్యలు కూడా పరిష్కారమవుతాయని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. రాష్ట్రఆదాయం పెరిగితేనే ప్రజలతో పాటు.ప్రభుత్వ యంత్రాంగానికి కూడా మేలు జరుగుతుందన్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి చంద్రబాబు, లోకేశ్ ల కష్టాన్ని గుర్తించి, పవన్ కల్యాణ్ కోరికను మన్నించి సుదీర్ఘకాలం కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉండేలా తమ వంతు కృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. ప్రభుత్వాల మార్పు వల్ల ప్రజలకు.. రాష్ట్రానికి నష్టమే ఎక్కువ జరుగుతుందనే నిజాన్ని గుర్తించాలన్నారు.

**లోకేశ్ నిర్ణయం చాలా గొప్పది..**

విద్యారంగాన్ని దేశానికే తలమానికంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతోనే యువ నాయకుడు లోకేశ్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారన్న ప్రత్తిపాటి.. పాఠ్యాంశాలతో పాటు. మారుతున్న కాలానికి తగినట్టు సాంకేతికాంశాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్న ఆయన నిర్ణయం నిజంగా గొప్పదన్నారు. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్.. క్వాంటమ్ టెక్నాలజీపై విద్యార్థి దశనుంచే పిల్లలకు అవగాహన కల్పించే దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషి భావితరాల నైపుణ్య ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, కూటమి నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేద రోగుల మనో ధైర్యం సీఎం చంద్రబాబు నాయుడు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 40 లక్షలకు పైగా,

47 చెక్కులు బాధితులకు అందించిన

నంద్యాలఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి....

**నందికొట్కూరు డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకున్నా పేద రోగులు ఇబ్బంది పడకూడదని, ముఖ్యమంత్రి సహాయ నిధితో ఆర్థిక భరోసా కల్పించి ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదమలు తెలుపుతున్నామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఆదివారం నంద్యాల పార్లమెంట్ పరిధిలోని 47 మంది భాదితులకు, సుమారు రూ. 40 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నేరుగా భాధితులకే ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అందజేశారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ మనసున్న మా రాజుముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పేదలు ఆసుపత్రి లో వైద్యం తీసుకొని ఆర్థిక భరోసా కోసం తన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకోగా పేదల ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ విడుదల చేసి మీకు నేనున్నానన్న భరోసా కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ఋణం తీర్చుకోలేనిదన్నారు.నంద్యాల పార్లమెంట్ పరిధిలోని మిడ్తూరు మండలం తిమ్మాపురం కు చెందిన ఎన్. అనిత కు (ఫణి భూషణ్ రెడ్డి) రూ.902645 లు, కర్నూలు నగరం, 4వ తరగతి కాలనీకి చెందిన కమల్ బాషాకు రూ. 405341లు, గడివేముల మండలం కరిమద్దేల గ్రామానికి చెందిన శీల. మల్లేశ్వర్ కు రూ.116606 లు, పగిద్యాలకు చెందిన ఎం జయరాఘవ నాయుడుకు రూ.122195 లు, రుద్రవరం మండలం చిన్న కంబాలూరుకు చెందిన వై. నాగరాజుకు రూ.131747లు, నంద్యాల మండలం, అయ్యలూరు కు చెందిన టి.పెద్ద అవులన్నకు రూ.131564లు, అయ్యలూరు కు చెందిన బి.జయలక్ష్మి కి రూ.15000లు, అయ్యలూరుకు చెందిన బి.జిగ్నేష్ కుమార్ కు రూ.33037లు, డోన్ మండలం, చిన్నమల్కాపురంకు చెందిన జె. శేఖర్ కు రూ.50250లు, నంద్యాల పట్టణం, లలితా నగర్ కు చెందిన ఆదినారాయణ రెడ్డి కి రూ.121677 లు, నంద్యాల మండలం మిట్నాలకు చెందిన కె. రత్నమ్మకు రూ.48500 లు, సిరివెళ్ల మండలం చెన్నూరుకు చెందిన జి రాహుల్ రుషికి రూ.20000లు, సిరివెళ్ల మండలం కోటపాడుకు చెందిన రాణెమ్మ కు రూ.20000 లు, ఆళ్లగడ్డ మండలం నల్లగట్ల కు చెందిన డి. దస్తగిరికి రూ.25000 లు, నంద్యాల పట్టణం ఫరూక్ నగర్ కు చెందిన ఎ. శివ శంకర రెడ్డికి రూ. 48795లు, నంద్యాల ఎన్ జి ఓ కాలనీకి చెందిన టి సరితకు రూ.34000 లు, కొత్తపల్లి మండలం గోకవరం కు చెందిన జె దాక్షాయణికి రూ.42600 లు, రుద్రవరం కు చెందిన కె లక్ష్మీ నరసింహులుకురూ.75000లు, కర్నూలు నగరం ఏ పి హెచ్ పి కాలనీ కి చెందిన కె శ్రావణికి రూ.75785లు, దొర్నిపాడు మండలం చాకరాజువేములకు చెందిన

**భూమా చిన్న నారాయణ కు**

రూ.35184లు, నంద్యాల చాంద్ బడాకుచెందిన జియశస్వినిరెడ్డికిరూ.40000లు, నంద్యాల నీలివీధికి చెందిన బాషాకు రూ.18500లు, నంద్యాల మండలం అయ్యలూరుకు చెందిన

**కే. హేమకు రూ.15164లు,**

ఓర్వకల్లు మండలం, కొమరోలు కు చెందిన వెంకటేశ్వర్లుకు (వైరలు డెత్ ) రూ. 54910లు, పాణ్యం మండలం, నెరవాడ కు చెందిన ఏ. తులసమ్మ కు రూ.115818 లు, నంద్యాల మండలం చాపిరేవుల కు చెందిన ఇ ఇందిరప్రియదర్శినికి, రూ. 96572 లు, బండిఆత్మకూరు మండలం, ఏ. కోడూరు కు చెందిన ఎస్ శిరీషకు రూ.20000లు, బండిఆత్మకూరు మండలం చిన్నదేవలాపురంకు చెందిన కె పుష్పలతకు రూ. 37378లు, ఓర్వకల్లు మండలం, ఉయ్యాలవాడ కు చెందిన ఎం. మురళీరెడ్డికి రూ.73418 లు, మిడ్తూరు మండలం తలముడిపికి చెందిన కె. స్వర్ణలత కు రూ. 50000 లు, గడివేముల మండలం బిలకళగూడూరు కు చెందిన పి ఎస్ నాగలక్ష్మమ్మ కు రూ. 60000 లు, నంద్యాల మండలం ఊడుమాలుపురంకు చెందిన చిన్నవెంకటేశ్వర్లు కు రూ. 30000 లు, బండిఆత్మకూరు మండలం సింగవరం కు చెందిన ఎస్. షకీర్ బీ కి రూ. 40000 లు, వెలుగోడు మండలం వేల్పనూరు కు చెందిన జి. నాగేశ్వరమ్మకు రూ. 50000 లు, నంద్యాల నీలివీధి కి చెందిన కే. వసుంధర కు రూ. 146712 లు , నంద్యాల మండలం కానాలకు చెందిన ఎం. రాజేశ్వరి కి రూ. 25541 లు, నంద్యాల విశ్వనగర్ కు చెందిన కె. మల్లికమ్మ కు రూ. 26038లు, నంద్యాల మండలం అయ్యలూరు కు చెందిన ఎం. నాగభూషణం కు రూ. 122220 లు, దొర్నిపాడు మండలం చాకరాజువేముల కు చెందిన భూమా మనోజ్ కుమార్ రెడ్డి కి రూ. 69584 లు, కర్నూలు రాఘవేంద్ర నగర్ కు చెందిన పి. చంద్రమ్మ కు రూ. 55000 లు, ఓర్వకల్లు మండలం హుసేనాపురం కు చెందిన అశ్వత్తామయ్య కు రూ. 25655 లు, కర్నూలు నగరం రామచంద్ర నగర్ కు చెందిన టీ. తేజేశ్వరి కి రూ. 18000 లు, నంద్యాల వి సి కాలనీ కి చెందిన అబ్దుల్ రసీదు కు రూ. 31000 లు, అవుకు మండలం మిట్టపల్లి కి చెందిన కే. సరోజ కు రూ. 35000 లు, నంద్యాల ఎస్ బి ఐ కాలనీ కి చెందిన ఏ. జయలక్ష్మమ్మ కు రూ. 69327 ల చెక్కులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పంపిణీ చేయగా, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న భాధితులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1 నుంచి 'మీ ఇంటికి,మీ డాక్టర్'

నంద్యాల జిల్లాలో గిరిజన చెంచు కుటుంబాలకు

మొబైల్ హెల్త్ క్లినిక్ సేవలు

వైద్యులు, నర్సులు, ఫార్మసిస్టులు, డ్రైవర్ల

పోస్టులకు ఆహ్వానం

జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా



**నంద్యాల జిల్లా శ్రీశైలం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలం,నంద్యాల జిల్లాలోని గూడేలలో నివసిస్తున్న నిరుపేద చెంచు గిరిజన కుటుంబాలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో 'మీ ఇంటికి%ౌ% మీ డాక్టర్' కార్యక్రమాన్ని ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షురాలు జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, న్యూఢిల్లీకి చెందిన రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ ఫౌండేషన్ (REC Foundation) ఆర్థిక సహకారంతో నంద్యాల జిల్లాలో అమలు చేయనున్నట్లు ఆమె వెల్లడించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ అధ్యక్షులైన గవర్నర్ చేతుల మీదుగా ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ ప్రాజెక్టును జిల్లాలో రూ.1.20 కోట్ల వ్యయంతో మూడు సంవత్సరాల పాటు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా చెంచు కాలనీల్లో నివసిస్తున్న ప్రజలకు మొబైల్ హెల్త్ క్లినిక్స్ ద్వారా ఇంటి వద్దకే ప్రాథమిక వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ సమన్వయంతో మొబైల్ హెల్త్ క్లినిక్స్ను నిర్వహించి ప్రజారోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. మాతా-శిశు మరణాలను తగ్గించడం, సంక్రమణ వ్యాధుల నియంత్రణ, ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతాల్లో నూరు శాతం టీకాల కవరేజీ సాధించడం, గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు అవసరమైన వైద్య పర్యవేక్షణ అందించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆమె వివరించారు.


ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ
నంద్యాల జిల్లా శాఖ
నంద్యాల, 518501

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (IRCS), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ వారు, ఆర్.ఈ.సి. ఫౌండేషన్, ఢిల్లీ వారి సహకారంతో నంద్యాల జిల్లాలో మూడు సంవత్సరాల పాటు అమలు చేస్తున్న "మీ ఇంటికి మీ డాక్టర్" కార్యక్రమానికి సంబంధించిన క్రింది పోస్టుల కోసం అర్హులైన వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

డాక్టర్ - అర్హత: MBBS/MD, నెలవారీ వేతనం: రూ.80,000
నర్స్ - అర్హత: GNM / B.Sc, నెలవారీ వేతనం: రూ. 25,00
ఫార్మసిస్ట్ - అర్హత: B. Pharma / డిప్లొమా ఇన్ ఫార్మసీ, నెలవారీ వేతనం రూ. 18,000
డ్రైవర్ - హెవీ వాహనాల డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి. కనీసం ఐదు సంవత్సరాల అనుభవం అవసరం, నెలవారీ వేతనం రూ. 18,000

ఆసక్తి గల అభ్యర్థులు తమ బయో-డేటాతో కూడిన దరఖాస్తులను redcrossnandyal@gmail.com మరియు redcrossap@gmail.com అనే ఈమెయిల్ ఐడీలకు 15 జనవరి 2026 లోపు పంపవలసిందిగా కోరడమైనది.

జిల్లా కలెక్టర్ & ప్రెసిడెంట్
IRCS, నంద్యాల జిల్లా

ఈ మొబైల్ హెల్త్ క్లినిక్ నిర్వహణ నిమిత్తం డాక్టర్, నర్స్, ఫార్మసిస్ట్, డ్రైవర్, పోస్టులకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఈ సందర్భంగా,జిల్లా కలెక్టర్ తెలిపారు.

**పోస్టుల వివరాలు అర్హతలు – వేతనాలు :**

**డాక్టర్ :** ఎంబీబీఎస్ / ఎండీ పూర్తి చేసి ఉండాలి. నెలవారీ వేతనం – రూ.80,000/

నర్స్ : జీఎన్ఎం / బీఎస్సీ నర్సింగ్ అర్హత ఉండాలి. నెలవారీ వేతనం – రూ.25,000/-

**ఫార్మసిస్ట్ :** బీ.ఫార్మసీ / డిప్లొమా ఇన్ ఫార్మసీ పూర్తి చేసి ఉండాలి. నెలవారీ వేతనం – రూ.18,000/-

**డ్రైవర్ :** హెవీ వాహనాలు నడిపేందుకు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. కనీసం ఐదేళ్ల అనుభవం తప్పనిసరి. నెలవారీ వేతనం రూ.18,000/-

ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తమ బయోడేటాతో కూడిన దరఖాస్తులను %తీవ-ఎతీశీంంఋఅ-ఋశ్రీఏస్త్రఋఆశ్రీ.ఏశీఎ, తీవ-ఎతీశీంయఋజూఏస్త్రఋఆశ్రీ.ఏశీఎ% ఈమెయిల్ చిరునామాలకు 2026 జనవరి 15లోపు పంపాలని జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు జి. రాజకుమారి ప్రకటనలో పేర్కొన్నా రు



## దాసరి మాణిక్యరావు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న టిడిపి నాయకులు

**చెరుకుపల్లి డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దాసరి మాణిక్యరావు ( 70) ఆదివారం మృతి చెందాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆదివారం చెరుకుపల్లి నివాసంలో మృతి చెందాడు. మాణిక్యరావు మృతి పట్ల రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. శివప్రసాద్ తో పాటు స్థానిక నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, డి సి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి, పట్టణ అధ్యక్షులు సొంటి సుబ్బారావు, సీనియర్ నాయకులు దివి రాంబాబు, మల్లాది రామకృష్ణ, కొనకాల రవి కిరణ్, వి రామారావు, కందుల వెంకటేశ్వరరావు, దివి శ్రీనివాసరావు, నాగుల రామకృష్ణ, లచ్చి రమేష్ పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మాణిక్యరావు మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకి అనగాని శివప్రసాద్ 10000/- రూపాయలను, స్థానిక నాయకులు కొనకాల రవికిరణ్ 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. పార్టీ పరంగా మాణిక్యరావు కుటుంబానికి తగిన సహాయ సహకారాలు అందిస్తామని డీసీ చైర్మన్ ఎంఆర్కే మూర్తి అన్నారు.

అఖండ భూమి

సోమవారం 29-12-2025

# తెలుగుదేశం బలం.. ధైర్యం.. తరగని ఆస్తి కార్యకర్తలే : ప్రత్తిపాటి

కూటమిప్రభుత్వ పాలన ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష అయితే.. అభివృద్ధి, సంక్షేమానికి అడ్డుపడే రాక్షసమూకకు రామబాణమని చాటి చెప్పండి.

కష్టసుఖాల్లో అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం కార్యకర్తలకు భయం లేదు.

ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి, వారితో ఉల్లాసంగా గడిపిన ప్రత్తిపాటి.




**చిలకలూరిపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశంపార్టీ బలం.. ధైర్యం.. తరిగిపోని ఆస్తి కార్యకర్తలేనని, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధత, విధేయతలకు వారు ప్రతిరూపాలని, వారి తెగువ, పనితీరే కష్టకాలంలో పార్టీని ప్రజలకు చేరువ చేసింద ని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. ఆదివారం చిలకలూరిపేట పట్టణంలోని స్థానిక క్యాంపు కార్యాలయంలో ఉత్తమ కార్యకర్తలతో సమావేశమైన ప్రత్తిపాటి.. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేయడంలో మంచి పనితీరు కనబరిచిన 40 మంది పసుపు సైనికులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించి అభినందించారు.

**కార్యక్రమంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ..**

కూటమి ప్రభుత్వ సుపరిపాలన.. ప్రజలకు, రాష్ట్రానికి శ్రీరామరక్ష వంటిదని, అలానే పరిస్థితుల్ని బట్టి.. ప్రజల్ని వేధిస్తూ, రాష్ట్ర అభివృద్ధి, జనసంక్షేమాన్ని అడ్డుకునే రాక్షసమూకను తుదముట్టించే రామబాణం కూడా అవుతుందన్నారు.

**పార్టీ బలం.. బలహీనత రెండూ కార్యకర్తలే**

యువనేత, పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి లోకేశ్ కార్యకర్తలకు అన్నివేళలా అండగా నిలుస్తున్నారని, పార్టీ నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించే ఒకరిద్దరిపై కాస్త కరుకుదనంగా వ్యవహరించినా, ఆయన అందరికి న్యాయమే చేస్తాడని ప్రత్తిపాటి పేర్కొన్నారు. టీడీపీ అధినేత.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం ఏపీని తప్పకుండా ప్రపంచం గర్వించేస్థాయిలో నిలుపుతుందని, అప్పుడు ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసి మరీ గర్వపడొచ్చన్నారు. తెలుగుదేశం బలం.. బలహీనత రెండూ కార్యకర్తలే అన్న ప్రతిపాటి.. వారు నిరాశగా, నిరాసక్తితో ఉండటం ప్రజలకు మంచిది కాదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాలకులు దౌర్జన్యాలు, దుర్మార్గాలను ఎదిరించి ప్రజల పక్షాన నిలిచిన కార్యకర్తలు.. అధికారంలోకి వచ్చాక కొంత అసంతృప్తికి గుర్రై అలకబూనారని, అండగా నిలిచే అధినాయకత్వం ఉన్నంతకాలం, ఎవరూ నిరుత్సాహపడాల్సిన పనిలేదని ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. 4 దశాబ్దాల సుదీర్ఘ ప్రయాణంలో పార్టీ ఆటుపోట్లు.. ఒడిదుడుకులు.. కుట్రలుకుతంత్రాలు.. గెలుపోటముల్ని తట్టుకొని నిలబడటానికి కారణం కార్యకర్తల పనితీరేనని ప్రత్తిపాటి పేర్కొన్నారు.

**పేరుపేరునా అభినందన.. అందరితో ఫోటోలు..**

సూపర్ -6 సహా ఏడాదిలో మన మంచి ప్రభుత్వం అమలుచేసిన, చేయని హామీల్ని ప్రజలకు చేరువ చేశారని, సుపరిపాలనలో తొలి అడుగు పేరిట ప్రజలకు చేరువైన విధానం మున్ముందూ కొనసాగాలని ఈ సందర్భంగా ప్రత్తిపాటి సూచించారు. ఉత్తమ కార్యకర్తలుగా ఎంపికైన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా అభినందనలు తెలిపిన ప్రత్తిపాటి.. అందరితో విడివిడిగా ఫోటోలు దిగి, వారి ఆనందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు గంగా శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వందేళ్ళ కమ్యూనిస్టు పార్టీకి విప్లవ జేజేలు



ఆలేరులో న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ సభ....

**ఆలేరు డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** దురదనానికి ఎదురు నిలబడి, వెట్టిచాకిరి నుండి ప్రజలను విముక్తి కల్పించి, వందేళ్లుగా శ్రామిక వర్గపు వైపు నిలబడి పోరాడుతున్న కమ్యూనిస్టు పార్టీకి అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి, జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్యలు విప్లవ జేజేలు తెలిపారు. ఆదివారం నాడు భారత దేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి వందేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఐ ఎంఎల్ నేడేమో కోసి కార్యాలయంలో పార్టీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ అధ్యక్షతన వందేళ్ల కమ్యూనిస్టు పార్టీ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ 1925లో ప్రారంభమైన కమ్యూనిస్టు పార్టీ ప్రస్థానం నేటికీ అలుపు ఎరుగని పోరాటాలతో ముందుకు సాగుతుందని అన్నారు. దేశ స్వాతంత్ర ఉద్యమం నాటి నుండి నేటి వరకు కార్మికుల హక్కుల పోరాటంతో ఎర్రజెండా ఎప్పుడూ పీడిత ప్రజల పక్షాన నిలిచిందని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ద్వారా భూమి, భుక్తి, వెట్టిచాకిరి ముక్తి కోసం సాగించిన వీరోచిత పోరాటం ప్రపంచ పోరాట చరిత్రలోనే చెప్పుకోదగినదిగా అభివర్ణించారు. ఆ పోరాట స్ఫూర్తితోనే నేటి యువతరం పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రస్తుత పాలకాల విధానాల వలన కార్మిక లోకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని 11 ఏళ్లుగా పాలిస్తున్న మోడీ నాయకత్వంలోని బిజెపి సంకీల ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, మతతత్వ విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత దేశ పౌరులపై ఉందని గుర్తు చేశారు. కార్మిక, రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా కార్మికులు, కర్షకులు సంఘటితంగా పోరాడాలని కోరారు. గత 15 ఏళ్లుగా 75 రకాల పరిశ్రమల్లో వేతన సవరణలు చేయకపోవడం అత్యంత అమానుషమని అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడమే కాకుండా, పథకానికి రాష్ట్రం 40 శాతం నిధులు ఇవ్వాలని చెప్పడం ద్వారా కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలపై అదనపు భారాలు మోపుతుందని ఆరోపించారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని నీరు గారు చర్యలు భాగంగానే బిజెపి ప్రభుత్వం ఈ విధానాన్ని ప్రవేశపెట్టిందని అనుమానం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీ వందేళ్ళ ఉత్సవం కేవలం వేడుక మాత్రమే కాదని, ఇది రాబోయే రోజులలో ప్రజా వ్యతిరేక విధానాలపై సాగించే పోరాటాలకు పునరకితం కావాల్సిన సమయం అని అన్నారు. పాలక ప్రభుత్వాలు ఇస్తున్న విధానాలకు వ్యతిరేకంగా దేశ ప్రజలు, యువకులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, మహిళలు, సబ్బండ వర్గాల ప్రజలు ఐక్యంగా ఉద్యమించి తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాచకొండ సీత, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, నాయకులు మామిడాల బాల మల్లేష్, చీరబోయిన రాజయ్య, బర్మ బాబు, మందనపల్లి ఉపసర్పంచ్ పద్మ శశిరేఖ, నాయకులు కొమురయ్య, కుమారస్వామి, తమ్మడి అంజయ్య, తలారి వెంకటేష్, మంకయ్య, మార్కండేయ, మేకల వెంకటేష్, సంచు రాములు, కొంగరి ప్రమీల, కొమ్మిడి లత, గోపాల్ రెడ్డి, కొంగరి సాయిరాం, కల్లెపు చంద్రయ్య, సిద్ధంకి నరసయ్య, ఊరడి రామచంద్రు, తమ్మడి రమేష్, ఆర్ ఉదయ్, తదితరులు పాల్గొన్నారు....

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ

తెలంగాణ ఇచ్చిన పార్టీ

ప్రజాపాలన తో ముందుకు నడుస్తున్న పార్టీ

డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొప్పుల వేణారెడ్డి




**సూర్యాపేట, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్)లో పార్టీ పతకావిష్కరణ చేసిన డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ అంటే ప్రజల కోసం పోరాటం,కాంగ్రెస్ అంటే అభివృద్ధి,సంక్షేమం,కాంగ్రెస్ అంటే ప్రజల భవిష్యత్ అని దేశ స్వాతంత్ర్యానికి పునాది వేసి, సామాజిక న్యాయం, సమానత్వం,ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశాన్ని ముందుకు నడిపిస్తున్న ఏకైక పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 1885 డిసెంబర్ 8న బొంబాయిలో 72 మంది తో ఏర్పడ్డ జాతీయ కాంగ్రెస్ పార్టీ నేడు దేశంలోని 140 కోట్ల ప్రజల హృదయాలను గెలుచుకుందన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రజల్లో జాతీయ భావాన్ని రేకెత్తించి బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. దేశంలో ప్రజలను ఐక్యం చేసి బ్రిటిష్ వారి నుంచి దేశానికి స్వాతంత్ర్యం తేవడంలో కీలకపాత్ర వహించింది కాంగ్రెస్ అని అన్నారు. ఎంతో మంది స్వతంత్ర పోరాటంలో భాగస్వాములు అయ్యి కుటుంబాలను, ఆస్తులను త్యాగం చేసి ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గి దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొత్తలో దేశంలో ప్రజలు తీవ్రమైన పేదరికంలో ఉన్నారని తెలిపారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాలు తీర్చడం, మరోవైపు దేశాన్ని పటిష్టం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చేసిన సేవలు ప్రజలు మరవలేరన్నారు. 50 ఏళ్ల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ప్రపంచంలో ఒక బలమైన ఆర్థిక పరిపుష్టి గల దేశంగా తీర్చిదిద్దిందని చెప్పుకొచ్చారు. గాంధీ, నెహ్రూల కలయిక ఈ దేశానికి ఎంతో మేలు చేసిందన్నారు. వేలాది మంది త్యాగం, వారి జైలు జీవితం వారి నిస్వార్థ సేవతోనే నేడు మనం స్వతంత్ర దేశంలో అన్ని హక్కులను అనుభవిస్తూ జీవిస్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా ఈ దేశంలో ఒక పటిష్టమైన పార్టీగా నెలదొక్కుకుందంటే ఆ పార్టీ మూల సిద్ధాంతాలు. పార్టీలోని నాయకులు కారణమన్నారు. సోనియమ్మ, పీవీ, మన్మోహన్, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లాంటి వాళ్ళు దేశం కోసం నిరంతరం శ్రమించారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన తెలంగాణ ప్రజల 60 ఏళ్ల ఆకాంక్షలను తీర్చినా అది కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యం అయ్యిందని చెప్పుకొచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి ఫలితంగా అధికారంలోకి వచ్చామన్నారు.

## నూతన రోడ్డు సుంకిశాల నుండి కాటేపల్లి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వలిగొండ నూతన సర్పంచ్



**వలిగొండ డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని సుంకిశాల నుండి కాట పెల్లి నూతన రోడ్డు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో వలిగొండ మండలం సుంకిశాల నుండి కాటేపల్లి వరకు 49.50 కోట్లు రూపాయలతో నూతనంగా నిర్మించిన రహదారిని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు ఆయా శాఖ అధికారులు వలిగొండ నూతన సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్, కంకల కిష్టయ్య, మాజీ సర్పంచ్ బొల్ల శ్రీనివాస్, యూత్ అధ్యక్షులు మైసొల్ల ప్రవీణ్, భువనగిరి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మారగోని శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## రేషన్ రవాణా వేగవంతం చేయాలి : ఎన్ఫోర్స్మెంట్ డీటీ...!



**చండూరు మండలం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** చౌక దుకాణాలకు చేరాల్సిన రేషన్ను సకాలంలో రవాణా చేయాలని ఎన్ఫోర్స్మెంట్ డీటీ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. పౌర సరఫరాల సంస్థ గిడ్డంగి నుంచి ఆయా చౌక దుకాణాలకు జనవరి 1వ తేదీ లోపు రేషన్ చేరేలా చర్యలు తీసుకోవాలని గిడ్డంగి భాద్యులకు సూచించారు. రేషన్ డీలర్ స్టాక్ పంపకపోతే, సరకు దిగుమతి చేసుకోవడంలో ఏదైనా సాకులు చెప్తే క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామన్నారు..

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం...!



**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు రాజీవ్ గాంధీ చౌరస్తా లో చండూరు మున్సిపాలిటీ,మండలం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.మండల అధ్యక్షులు కొరిమి ఓంకారం మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ జెండా ఎగరవేసి మిఠాయిలు తినిపించుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్రం తెచ్చిన పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ మన దేశానికి అనిమిత్యం లాంటి ప్రధాన మంత్రులను అందించిన పార్టీ మాజీ ప్రధాన మంత్రుల ను స్మరించుకుని వారి ఆశయాలకోసం అందరూ అంకితభావంతో పని చెయ్యాలని పిలుపునిచ్చారు కార్యక్రమంలో... మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్,మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా నల్లగొండ జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు, మహిళా అధ్యక్షురాలు పల్లవి, కారింగు రామ్మూర్తి. పన్నాల లింగయ్య, పున్న ధర్మేందర్, బెల్లంకొండ శేఖర్, బీనపల్లి శేఖర్, భూతరాజు దశరథ, అయితరాజు మల్లేష్, కల్లెట్ల మారయ్య, మాస కృష్ణ, కన్నె బోయిన నాగరాజు,దోమల పల్లి జంగయ్యా,మారగొని శివ,శేఖర్, తదితరులు పాల్గొన్నారు..

## పాక హనుమంతుకు కన్నీటి వీడ్కోలు...!



స్వగ్రామం పుల్లెంలలో అంత్యక్రియలు

**నల్గొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మావోయిస్టు పార్టీ అగ్రనేత పాక హను మంతు అంత్యక్రియలు నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామంలో కొనసాగుతున్నాయి. ఈ అంతిమయాత్రకు సీపీఐఎం, సీపీఐ, సీపీఐఎంఎల్ శ్రేణులు భారీగా తరలివచ్చారు. భారీ పోలీసు బం దోబస్తు మధ్య అంతిమయాత్ర సాగుతోంది. ఒడిశాలో ఈనెల 25వ తేదీన జరిగిన ఎదు రుకాల్పుల్లో పాక హనుమంతు మృతిచెం దిన విషయం తెలిసిందే. 1961లో పుల్లెంల గ్రామంలో జన్మించిన హనుమం తుకు ముగ్గురు చెల్లెళ్లు, ఇద్దరు తమ్ముళ్లు ఉన్నారు. తల్లిదండ్రులిద్దరూ చనిపోవడంతో పుల్లెంలలో ఆయన పుట్టిన ఇల్లు పడావు పడింది. ఆయన ఒక సోదరుడు నల్లగొండలో నివాసం ఉంటుండగా సోద రీమణులు హైదరాబాద్ లో నివసిస్తున్నారు. నల్లగొండలోని ఎన్జీ కాలేజీలో హనుమం తు డిగ్రీ చదివారు డిగ్రీ సెకండియర్ లోనే మావో యిస్టు ఉద్యమం లో చేరారు. మావోయిస్టు పార్టీలో అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా, రాష్ట్రస్థాయి నేతగా ఎది గారు. నాలుగున్నర దశాబ్దాలుగా మావో యిస్టు ఉద్యమంలో కీలకంగా ఉన్నారు. ఆయన మృతి మావో యిస్టు ఉద్యమానికి భారీ దెబ్బ అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు..

## ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో అమరా రమాదేవికి శుభాకాంక్షలు తెలిపిన: ఆలపాటి వెంకట్రావు

అంతటి ఆదరణ ను మా పట్ల చూపిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కు హృదయ పూర్వక నమస్కారాలు :ఆలపాటి వెంకట్రావు



**చిలకలూరిపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శిగా నియమితులైన పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళా నాయకురాలు అమరా రమాదేవికి,పట్టణానికి చెందిన ఆర్యవైశ్య ప్రముఖులు ఆలపాటి వెంకట్రావు స్థానిక ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో రమాదేవి కి శాలవ తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆలపాటి వెంకట్రావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకమైన పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కమిటీలో మన పట్టణానికి చెందిన ఆర్యవైశ్య మహిళా కు చోట కల్పించినందుకు మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, తొలి నుంచి మన శాసన సభ్యుల వారు ఆర్యవైశ్యలను ప్రత్యేక గౌరవ భావంతో అత్యధిక ప్రాధాన్యతను అన్ని వేళల కల్పిస్తారని పార్టీలకు అతీతంగా అన్ని విధాలుగా ఆర్యవైశ్యులకు అండగా నేనున్నాను అనే భరోసాను శాసన సభ్యులు పత్తిపాటి పుల్లారావు వారి సతీమణి వెంకట కుమారి కల్పిస్తారన్న విషయం ఆర్యవైశ్యులతో పాటు ఈ నియోజకవర్గంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఘంటాపధంగా చెప్తారని అంతటి ఆదరణ ను మా పట్ల చూపిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కు హృదయ పూర్వక నమస్కారాలను తెలియజేస్తున్నట్లు ఆలపాటి వెంకట్రావు ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పేరును తొలగించడం దుర్మార్గమైన చర్య

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన...





**రాజపేట డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి అవకాశం కల్పించే మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అభివర్ణించారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ 140 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఆయన కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం మహాత్మా గాంధీ స్మారక విగ్రహం ముందు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం పేరు మార్చడం, పథకంలో రాష్ట్ర వాటాను 40 శాతం పెంచడం ద్వారా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఉపాధి అవకాశాలను కొల్లగొట్టడానికి కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. గత యూపీఏ ప్రభుత్వం 90% వాటాను భరిస్తూ, రాష్ట్రాలపై 10% వాట విధించి దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, రాజపేట అధ్యక్షులు ఐరేని నవీన్, సర్పంచులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ శాఖల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## సహకార సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి

రైతులకు అవసరమైన యూరియా కొరతను లేకుండా చర్యలు తీసుకోవాలి....

సిపిఎం మండల కార్యదర్శి వెంకట నర్సు డిమాండ్....



**మోత్కూర్ డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు, జిల్లా, కేంద్ర సహకార సంస్థలకు పాలక మండల్లులను ప్రభుత్వమే నియమించే ఆలోచనలను విరమించుకోని, సహకార పరపతి సంఘాలకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు డిమాండ్ చేశారు. ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతాంగానికి అవసరమైన యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలని కోరారు. సహకార వ్యవస్థలో సంఘాలలో ఉన్న సభ్యులతో కాకుండా సొంత రాజకీయ కార్యకర్తలను ప్రభుత్వం నియమించే విధానం, సహకార వ్యవస్థను దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణమాఫీ, రైతు పెట్టుబడి సాయం చాలామంది రైతులకు అందకపోవడం, యూరియా సరఫరాలలో ప్రభుత్వం పట్ల రైతులు వ్యతిరేక భాగంలో ఉన్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం దొడ్డి దారిన సహకార సంఘాలలో పాలకవర్గాలను నియమించాలనే ఆలోచన చేస్తుందని అనుమాన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సహకారంతో రైతులకు రుణాలు, విత్తనాలు, ఎరువులు అందించడంలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల పాత్ర గణనీయంగా ఉందని గుర్తు చేశారు. అలాంటి వ్యవస్థలో నామినేటెడ్ చేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రవి వరి నాట్లు ప్రారంభమైనందున రైతులకు అవసరమైన యూనియన్ కొరత లేకుండా ప్రభుత్వం సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు....

## ఉన్నత చదువులు చదివి, కురుమ చైతన్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి

విద్యార్థులకు పిలుపునిచ్చిన ప్రభుత్వ విప్ బీర్ల...













**హైదరాబాద్ డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** కురుమ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, తమ చైతన్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, కురుమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు బీర్ల ఐలయ్య పిలుపునిచ్చారు. ఆదివారం నాడు హైదరాబాదులోని అఫ్జల్ గంజ్ లో కురుమ సంఘం రాష్ట్ర స్కిల్ ఎడ్యుకేషన్ కమిటీ ఆధ్వర్యంలో నైపుణ్యం పొందిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి, అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అనేక రంగాలలో నేటికీ కురుమ సామాజిక వర్గం వెనుకబాటుతనానికి గురవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ప్రభుత్వ సంక్షేమ పథకాలను లక్ష్యంగా చేసుకొని తమ ప్రతిభను చాటి చెప్పి, ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం ట్రస్ట్ చైర్మన్ ఎగ్గే మల్లేశం, రాష్ట్ర అధ్యక్షులు క్యామ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

సోమవారం 29-12-2025

## జడ్చర్ల లో కాంగ్రెస్‌కు షాక్: కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన వెంకటేశ్వర తండాకు చెందిన 200 మంది యువ నాయకులు





**మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నవాబుపేట మండలం వెంకటేశ్వర తండాకు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీ కీలక నాయకులు మరియు కార్యకర్తలు శుక్రవారం సిద్ధిపేట జిల్లా మార్కుక్ మండలం ఎర్రవల్లి నివాసంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ గారు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అంతకుముందు గ్రామస్తులందరూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. మాజీ మంత్రివర్యులు డా.సి.లక్ష్మారెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో ప్రజాప్రతినిధులు మరియు నాయకులు బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యంగా గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన విస్లావత్ బాబు నాయక్, ప్రస్తుత కాంగ్రెస్ ఉపసర్పంచ్ తావూరియా మరియు ఆరుగురు వార్డు సభ్యులు పార్టీ మారారు. వెంకటేశ్వర తండా మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ భగవాన్ నాయక్,ఎస్ రాజు %ు% చందర్ నాయక్ నేతృత్వంలో రెండు బస్సుల్లో గ్రామస్తులు ఎర్రవల్లి నివాసానికి తరలివెళ్లారు..బీఆర్ఎస్ నాయకులు, మహిళా కార్యకర్తలు,యువతరం యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ చేరికలతో మండలంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడిందని నాయకులు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై,పార్టీ నాయకత్వంపై నమ్మకంతోనే తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు చేరిన నాయకులు తెలిపారు. స్థానిక నాయకత్వం మరియు కేసీఆర్ విజన్ పట్ల గౌరవంతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ భారీ చేరికతో జడ్చర్ల నియోజకవర్గంలో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

## మున్సిపల్ ఉద్యోగికి శ్రద్ధాంజలి ఘటించిన కమీషనర్ హన్మంత రెడ్డి



**సూర్యాపేట, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** సూర్యాపేట మున్సిపాల్టీలో పారిశుద్ధ్య విభాగం నందు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి గా పనిచేయుచున్న బండారు మురళి అకాల మరణం చెందినందున ఏరియా హాస్పిటల్ లో ఉన్నఅతని పార్థివ దేహానికి మున్సిపల్ కమిషనర్ చొక్క హన్మంత రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ సార గండ్ల శ్రీనివాస్ , మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్ , తెరాస పట్టణ నాయకులు వల్దాస్ జానీ సానిటరీ జవాన్లు వేణు, ఖమ్రుద్దీన్ హనుమంతు, శ్రీను, విక్రమ్, మరియు మున్సిపల్ యూనియన్ నాయకులు తదితరులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు

## వలిగొండలో సర్పంచ్, వార్డు సభ్యులకు గణ సన్మానం : మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ డిసెంబర్ 28.( అఖండ భూమి న్యూస్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంలో నరసయ్య గూడెం సర్పంచ్ పసల జ్యోతి,విజయ్ ఆనంద్ మరియు వార్డ్ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రోడ్లు,సినీ ఫోటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ హాజరయ్యారు. వారు సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు పుష్పగుచ్చారు అందజేసి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా సంతోష్ గౌడ్





**రాజపేట డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులుగా రఘునాథపురం గ్రామ సర్పంచ్ పల్లె సంతోష్ గౌడ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం నాడు రాజపేట మండల కేంద్రంలో గల చిలిమేడి ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో విజయం సాధించిన సర్పంచుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు సెట్టు తిరుమలేష్ హాజరై మాట్లాడుతూ ఏ ఎన్నికలు వచ్చినా రాజపేట మండలంలో అత్యధిక స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి, నాయకులు ఎర్రగోకుల జస్వంత్, నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఇండ్ల అనుష సుమన్, సంపత్ కుమార్, బొడ్డు భాస్కర్, ఠాకూర్ లావణ్య ధర్మేందర్ సింగ్, ఇండ్ల రాజయ్య, పయ్యావుల ఎల్లయ్య, జిన్నపల్లి బాలరాజు రెడ్డి, కొండ ప్రమీల, పండరి, తదితరులు పాల్గొన్నారు....

## ఈత చెట్లను నరుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోళ్ళ మురళి గౌడ్ ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఈత చెట్లను నరుకుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జై గౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు రంగోళ్ళ మురళి గౌడ్ ఎక్సైజ్ అధికారులను కోరారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఆదివారం ఓ పత్రిక ప్రకటనలో ఆయన ఎక్సైజ్ అధికారులకు గౌడ కులస్తుల సమస్యను విన్నవించారు. తెలంగాణ వంటి ప్రాంతాల్లో వ్యక్తులు భూమి కోసం, నిర్మాణాల కోసం ఈత, తాటి చెట్లను చట్టవిరుద్ధంగా నరికివేస్తున్నారు, దీనివల్ల గీత కార్మికుల జీవనోపాధి దెబ్బతింటోంది, దీనిపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి.

సమస్యకు కారణాలు పరిణామాలు: అక్రమ నరికివేతలు: భూమి విలువ పెరగడంతో లే అవుట్లు వేయడం కోసం ఈత చెట్లు అడ్డం వస్తున్నాయని నరికివేస్తున్నారు. జీవనోపాధికి ముప్పు: తాటి, ఈత చెట్ల నుండి కల్లు గీసుకొని జీవించే గీత కార్మికుల ఉపాధి దెబ్బతింటోంది. ప్రభుత్వ స్పందన: చెట్లు నరికివేసే వారిపై ఎక్సైజ్ చట్టం కింద నాన్-బెయిలబుల్ కేసులు నమోదు చేయాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఉన్నాయి.

**కొన్ని సందర్భాల్లో:** కొన్నిసార్లు రైతులు తమ పొలాల్లో చెట్లు అడ్డుగా ఉన్నాయని తొలగిస్తున్నారు, కానీ దీనిపై కూడా నిబంధనలు ఉన్నాయి.

**ముగింపు:** భూమి కోసం అత్యాశతో కొందరు వ్యక్తులు, సంస్థలు ఈత చెట్లను నరికివేస్తుండగా, దీనిని నివారించడానికి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.

# మదర్ డైరీ ఎండి కృష్ణ రాజీనామాకు కారణాలు ఏమిటో

తిరిగి కొనసాగింపట్ల పాలకవర్గ సభ్యుల అత్యుత్సాహం...

తవ్వే కొద్ది బయటపడుతున్న ఎండి కృష్ణ అక్రమాల చిట్ట...

పాడి రైతుల సంక్షేమంపై పనిచేయాలి....

**ఆలేరు డిసెంబర్ 22. (అఖండభూమి న్యూస్):** ఉమ్మడి నల్లగొండ జిల్లా, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం (మదర్ డైరీ) ఎండి కృష్ణ అక్రమాల చిట్టా తవ్వే కొద్ది బయటపడుతూనే ఉంది. గతంలో ఎండి కృష్ణ ఎందుకు తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చిందో ఎవరికి తెలియదు. వెంటనే పాలకవర్గ సభ్యులు ఆయనను కొనసాగాలని ఎందుకు తీర్మానం చేశారో అనే విషయం ఇప్పటికీ గోప్యంగానే ఉంది. మదర్ డైరీ లాభాల బాటలో ఉందని తీర్మానించిన బోర్డు, వెంటనే అదే సమావేశంలో నష్టాలలో ఉందని తీర్మానించడం విచిత్రమైన సంఘటన. 35 కోట్ల రూపాయల నష్టంలో ఉందని బోర్డులో తీర్మానం చేసిన పాలకవర్గ సభ్యులు, చైర్మన్ తిరిగి అదే సమావేశంలో 2024 సంవత్సరంలో 1,45 కోట్ల లాభం, 45 ల ఇన్కమ్ టాక్స్ చెల్లించడం జరిగిందని ప్రకటించడం పట్ల పలువురు తప్పు పడుతున్నారు. ఎన్డిటిపి కి అప్పగించినందుకు ఎండి కొందరు డైరెక్టర్ల సహకారంతో అడ్డు కాలు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఎండి కృష్ణ చేసిన పొరపాటు వల్లనే ఈ పరిస్థితులు దాపురించాయని పాడు రైతులు ఆరోపిస్తున్నారు. ప్రభాస్ ఎంటర్ప్రైజెస్, ఆర్ వెంకట్రామిరెడ్డి, వెంకటయ్య రిపోర్టు, ఓం డైరీ, శ్రీ ప్రియ, చాణక్య కంపెనీలకు పాలక్రియవిక్రయాలు, నోట్ ఫైల్, తప్పుడు ఉత్తర్వుల జారీ, యాక్సిస్ బ్యాంకు అధికారులను తప్పుదోవ పట్టించడం వంటి అనేక ఆరోపణలు ఇప్పటికీ ఉన్నాయి. ట్యాంకర్ల పాలు తప్పుడు లెక్కలు ఇలాంటి అక్రమ భాగోతాలు ఎండి కృష్ణ చేయడం వెనుక కొందరు పాలకవర్గ సభ్యుల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. 8:30 కోట్ల లాభాల్లో ఉన్న మదర్ డైరీ ఒక్కసారిగా నష్టాల్లోకి కోల్పోవడం వెనుక ఉన్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పాటి రైతులు డిమాండ్ చేస్తున్నారు. మదర్ డైరీ చైర్మన్ పదవిని కొనుగోలు చేసుకునేందుకు కొందరు డైరెక్టర్లు అత్యుత్సాహం చూపిస్తుండగా, ప్రస్తుత చైర్మన్ దిగిపోవాలని మరికొందరు, ఎన్డిడీపీకి అప్పగించాలని మరికొందరు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వారి అవసరాలను బట్టి వ్యవహరిస్తున్నారు. ఇలా మదర్ డైరీలో జరుగుతున్న అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండడంతో అనేక వ్యయ ప్రయాసాలకు ఓర్చి, పాలను పోస్తున్న పాడి రైతులకు తీరని అన్యాయమే జరుగుతుందని ఆరోపణలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. పాడి రైతుల కష్టాన్ని దోచుకోవడం, మోసం చేయడం మానుకొని, సంస్థ అభివృద్ధి కోసం కృషిచేసి, పాటి రైతుల బకాయి బిల్లులను వెంటనే చెల్లించి, మదర్ డైరీ ని రక్షించి, భవిష్యత్తు తరాలకు అందించాలని డిమాండ్ చేస్తున్నారు....

# ఏరియా హాస్పిటల్లో పోస్టుమార్టం చేసేవారు లేక అవస్థలు

-ఎంఎన్ఓ లేక పోస్టుమార్టం లో తీవ్ర జాప్యం..

-25 సంవత్సరాల సీనియర్ ఎంఎన్ఓ కు బస్తీ దవాఖానకు బదిలీ..

-నిజామాబాద్ నుంచి వస్తేనే పోస్టుమార్టం..

-ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, వినయ్ రెడ్డిలు పట్టించుకోవాలి..

-జిల్లా వైద్యాధికారిని తో మాట్లాడాలి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం ఏరియా ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించే మేల్ నర్సింగ్ ఆర్డర్లీ (ఎంఎన్ ఓ) లేకపోవడంతో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, వివిధ సంఘటనలలో మృతి చెందిన వారి మృతదేహాలకు పోస్టుమార్టం చేయడంలో తీవ్రజాప్యం జరుగుతుండడంతో వారి కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. వివరాల్లోకి వెళితే ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో గత 25 సంవత్సరాలుగా ఎమ్ ఎన్ ఓ గా శ్రీనివాస్ అనే వ్యక్తి ఉండేవాడు. ఈయన ఆసుపత్రిలో ఉంటూ సకాలంలో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించేవారు. అయితే గత కొన్ని నెలల కిందట పోస్టుమార్టం నిర్వహించే శ్రీనివాస్ ను బాల్కొండ మండల ప్రభుత్వ ఆసుపత్రికి బదిలీ చేసిన ఆర్మూర్ ఏరియా హాస్పిటల్ డాక్టర్లు మృతదేహాల పోస్టుమార్టంకు అక్కడినుండి రప్పించేవారు. ఇన్చార్జి ఎం.ఎన్.ఓ గా చేస్తున్న శ్రీనివాస్ ను మామిడిపల్లి బస్తీ దవాఖానకు బదిలీ చేశారు. బస్తి దవఖానాలు అసలు పని ఎక్కువ ఉండదు. ఈయన బదిలీ కావడంతో నిజామాబాద్ ఆసుపత్రిలోని ఎంఎన్ఓ వస్తేనే మార్చురీ గదిలో నున్న మృతదేహాలకు పోస్టుమార్టం జరుగుతుంది. ఆర్మూర్ లోని ఏరియా ఆసుపత్రి పరిధిలో ఆర్మూర్, బాల్కొండ, జక్రాన్ పల్లి నియోజకవర్గాల లోని మండలాల్లో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలు, హత్యలు, గుర్తుతెలియని వ్యక్తులు మృతిచెందితే ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలోని మండలాలకు చెందిన మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి తరలిస్తారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో ప్రతిరోజు అనేక ప్రమాదాలు, సంఘటనలు జరుగుతుంటాయి. ప్రమాదాలలో మృతి చెందిన వారి మృతదేహాలను ఏరియా ఆసుపత్రికి తరలిస్తే పోస్టుమార్టం చేసే నాథుడు లేడు. అనేక సంవత్సరాల నుంచి ఈ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించే శ్రీనివాస్ ను మామిడిపల్లి లోని బస్తీ దవాఖానకు బదిలీ చేశారు. అక్కడ ఈయనకు ఏమైనా పని ఉంటుందంటే పెద్దగా ఏమీ ఉండదు. ఏరియా ఆసుపత్రిలో ఉంటే మృతదేహాలకు సత్వరం పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించేవారు. ఎమ్మెన్వో శ్రీనివాస్ బదిలీ కావడంతో ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం వచ్చే మృతదేహాలకు నిజామాబాద్ ఆస్పత్రిలోని ఎంఎన్ఓ వస్తేనే పోస్టుమార్టం జరుగుతుంది లేదా మరుసటిరోజే. ఈయన రాక ఆలస్యం అవుతుండడంతో పోస్టుమార్టంలో తీవ్ర జాప్యం జరుగుతుంది. ఒకే వ్యక్తి నిజామాబాద్, ఆర్మూర్ లో పోస్టుమార్టం చేస్తుండడంతో ఈ జాప్యానికి కారణం అవుతుంది. అయితే ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్, వైద్యులు డిఎం అండ్ హెచ్ ఓ ను కలిసి బస్తి దవాఖానాలో ఉన్న శ్రీనివాస్ ను ఆర్మూర్ కు పంపించాలని కోరిన బదిలీ కావడం లేదు. దీంతో వేరే మండలాల్లో ప్రమాదాలు జరిగి ఆర్మూర్ ఆసుపత్రిలో పోస్టుమార్టంకు వచ్చే మృతదేహాలకు తొందరగా పోస్టుమార్టం జరగక తీవ్ర జాప్యం జరుగుతుంది. ఒకవైపు కన్నవారు, తమ తోటి వారు ప్రాణాలు కోల్పోయారనే బాధ ఒకవైపు ఉండగా, మరోవైపు ఆసుపత్రిలో గంటల తరబడి వేచి ఉన్న పోస్ట్ మార్టం జరగకపోవడంతో బాధితుల మనోవేదన వర్ణాతీతం. ఒక్కోసారి ఉదయం నుంచి సాయంత్రం వరకు పోస్టుమార్టం కోసం మృతుల బంధువులు వేచి ఉంటున్నారు. ఇంత జరుగుతున్న పట్టణంలోని బస్తీ దవాఖానలో ఉన్న శ్రీనివాస్ అనే ఎంఎన్ఓ ను ఆర్మూర్ కు బదిలీ చేయడం లేదు. పోస్టుమార్టం లో తీవ్ర జాప్యం జరుగుతున్నందున స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చొరవ చూపి జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యాధికారితో మాట్లాడి పోస్టుమార్టం కోసం ఏరియా ఆసుపత్రిలో ఎంఎన్ఓ శ్రీనివాస్ ను బదిలీ చేయించాలని బాధిత కుటుంబ సభ్యులు కోరుతున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి సైతం చొరవ చూపి బస్తీ దవాఖానలోని శ్రీనివాస్ ను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రికి ఆసుపత్రికి బదిలీ చేయించాలి. ఎంఎన్ ఓ శ్రీనివాస్ ఏరియా ఆసుపత్రిలో ఉంటే ఆసుపత్రికి వచ్చే మృతదేహాలకు వెనువంటేనే పోస్టుమార్టం జరిపించి కుటుంబ సభ్యులకు అప్పగించే అవకాశం ఉంది. ఈ దిశగా ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రయత్నించాలని బాధితులు కోరుతున్నారు.

# జాతీయ మహాత్మా గాంధీ పేరుతోనే ఉపాధి హామీని కొనసాగించాలి

-కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పని దినాలను తగ్గించాలని కుట్ర..

-కేంద్రం 60 -రాష్ట్రం నలబై శాతం బిల్లుతో రాష్ట్రానికి 1500 కోట్ల భారం..

-2005 లో తెచ్చిన ఉపాధి హామీ పథకాన్ని కేంద్రం నీరుగారుస్తుంది..

-కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ ఆర్మూర్ పట్టణంలోని మహాత్మా గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో బైఠాయించి నిరసన తెలిపారు, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వినయ్ రెడ్డి మాట్లాడుతూ టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు.2005 లో కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టి గ్రామీణ ప్రాంత కూలీలకు ఉపాధి కల్పించిందన్నారు. ఇప్పుడు కేంద్రం ఉపాధి హామీ పేరును మార్చి పని దినాలను తగ్గించాలని చూస్తుందని విమర్శించారు. ఉపాధి హామీలో కేంద్రం 40 -రాష్ట్రం 40 శాతం నిధులు కేటాయించాలని లోక్సభలో బిల్లు తేవడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఈ బిల్లుతో రాష్ట్ర ప్రభుత్వానికి 1500 కోట్ల భారం పడుతుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

### 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

భారత జాతీయ కాంగ్రెస్141వ ఆవిర్భావ వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వతంత్రం రావడంలో దేశాన్ని పునర్ నిర్మించడంలో కాంగ్రెస్ పార్టీ చేసిన కృషిని మర్చిపోరాదన్నారు. మౌలిక వసతులను కల్పించి దేశాన్ని అగ్రగామిగా నిలిపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదే అన్నారు. విద్య, వైద్యరంగం తో పాటు, యువతకు ఓటు హక్కు కల్పించే దేశానికి ఐటీరంగం తెచ్చి విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాహుల్ గాంధీని ప్రధాని చేయడానికి కంకణ బద్దులు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబాగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చిన్నారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టం జీవన్, సర్పంచ్ లు ఎర్రం శ్రీనివాస్, ప్రవీణ్, జంబి హనుమాన్ ఆలయ కమిటీ చైర్మన్ రేగుళ్ల సత్యనారాయణ, మున్సిపల్ మాజీ చైర్మన్లు షేక్ మున్ను, లింగాగౌడ్, మాజీ కౌన్సిలర్ లు బారడ రమేష్, ఇంతియాజ్, విప్రి మాజీ సర్పంచ్ జీవన్, దేగాం మాజీ సర్పంచ్ మోతీరామ్, మారుతి రెడ్డి, ఐ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ లోకముత్యం రెడ్డి, నాయకులు విజయ్ అగర్వాల్, జిమ్మి రవి, ఫయీమ్, ప్రవీణ్, మట్టల శ్రావణ్, వెంకటగిరి, భూపేందర్, దేగాం శ్రీనివాస్ గౌడ్, సాజిత్, షాహిద్, కొక్కెర భూమన్న, సత్యం, భగత్, ఎస్.కె బబ్లు, నటరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రావులపల్లి నరసింహమూర్తి మాదిగ వర్ధంతి యాది సభ నిర్వహణ




- సామాజిక భావాలతో పయనిద్దాం అమరుల ఆశయాలు కొనసాగిద్దాం...డాక్టర్ భాను ప్రసాద్

**భద్రాచలం, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** భద్రాచలం స్థానిక టీఎస్జీవో కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ద్రవిడ ఉద్యమ యోధులు సామాజిక విప్లవకారులు పెరియర్,అమరుడు రావులపల్లి నరసింహమూర్తి మాదిగ ల యాది సభ నిర్వహించడం జరిగింది.ఈ యాది సభకు అధ్యక్షత ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అలవాల రాజా మాదిగ పెరియర్ వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రముఖ హేతువాది డాక్టర్ భాను ప్రసాద్,లాయర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అవులూరి సత్యనారాయణ, డి.ఎస్.పి కోఆర్డినేటర్ కోట రమణ,కిషోర్ మహారాజ్, యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి,13వ వార్డు నెంబర్ తాటి ఉదయ్,హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షురాలు పోడియం సావిత్రి లు మాట్లాడుతూ.... ఆత్మగౌరవ పోరాటలతో మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఉద్యమించిన ఉద్యమ వారసులను స్మరించుకోవడం,వారి ఆశయాలలో ముందు తీసుకెళ్లాలని సంకల్పంతోని చేసుకోవడం అనేది జరుగుతుందని అన్నారు.పెరియర్ ద్రవిడ ఉద్యమ స్థాపన కోసం కృషి చేయడం,రావులపల్లి నరసింహమూర్తి మాదిగ బ్రతికున్నన్ని రోజులు మహనీయుల ఆశయ సాధన కోసం మహనీయుల స్ఫూర్తితో మాలలు వేసుకున్న పెరియర్ జయంతి,వర్ధంతిలు జరిపే వారని గుర్తుచేశారు.భద్రాచలం నియోజక వర్గంలో ఎం.ఆర్.పి.ఎస్ ఉద్యమాన్ని రాజకీయ పార్టీలకు దీటుగా ప్రజల హక్కుల ఉద్యమంగా మలచిన మహనీయుడు ఆశయ సాధకుడు రావులపల్లి నరసింహమూర్తి మాదిగ అని,మానవీయ ఉద్యమాలకు ఊపిరిస్తున్న మహాజన నేత గౌరవ పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ అన్న సహచరుడుగా పేద ప్రజల అస్తిత్వం,ఆత్మ గౌరవం,హక్కుల పోరాట మార్గంలో ఎందరో యువ నాయకులను,కార్యకర్తలను తయారు చేసిన ఉద్యమ శిల్పి రావులపల్లి నరసింహ మూర్తి మాదిగ.ఏజెన్సీ ప్రాంతంలో గ్రామ గ్రామాన దండోరా జెండాలను ఎగరేసేందుకు శ్రమించిన శ్రామికుడు.సామాజిక ఉద్యమ బాటలో పయనిస్తున్న సమయంలో అనారోగ్య కారణంతో మనందరికి భౌతికంగా దూరమైన త్యాగశీలి రావులపల్లి నరసింహమూర్తి మాదిగ,ఎస్.సి,ఎస్.టి,బి.సి, మైనార్టీ,పేద ప్రజల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వ ఒత్తిళ్ళను,నిర్బంధాలను,అక్రమ కేసులను,బెదిరింపులను లెక్క చేయకుండా తన సిద్ధాంతం కోసం జీవితాన్ని త్యాగం చేసిన త్యాగమూర్తి రావులపల్లి నర్సింహమూర్తి మాదిగ. మహాజనులైన ఎస్.సి,ఎస్.టి, బి.సి,మైనారిటీ, పేదకులాల రాజ్యాధికార సాధన కోసం,లక్ష్యం కోసం శ్రమించిన రావులపల్లి నర్సింహమూర్తి ధన్య జీవి. శతాబ్దాల పోరాట యోధుడు. నర్సింహమూర్తి మనందరిలో ఉద్యమ స్ఫూర్తి నింపి అనంత విశ్వంలో కలిసి పోయాడు.ఆయన కలలు కన్న,ఆకాంక్షించిన ఆశయాలు నెరవేర్చేందుకు ఎం.ఆర్.పి.ఎస్ నాయకత్వం కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కూరపాటి వీరాజు మాదిగ,కొమ్ము హుస్సేన్ మాదిగ,రావులపల్లి సత్యం మాదిగ,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దగ్గుపాటి శ్రీరామకృష్ణ మాదిగ,మంద నరేష్ మాదిగ,మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, అధికార ప్రతినిధి తెల్లం సమ్మక్క, కుంట నాగరాజు,రావులపల్లి రవి, సాయి,బందెల రామకృష్ణ,కోకిల గాంధీ,ఏపీ యువతరం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బాబు నాయక్, బహుజన సంక్షేమ పరిషత్ ఏవి రావు,ఆర్.పి.ఐ పార్టీ నాయకులు జయ బాబు,పుల్లారావు,పేరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తాం

- స్వర్గీయ ఆర్ డిఆర్ చూపిన బాటలోనే యూత్ కాంగ్రెస్ కు అండగా ఉంటాం

- యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, డిసిసి అధ్యక్షులు గుడిపాటి నర్సయ్య



**సూర్యాపేట, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** స్థానిక సంస్థల ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ కు ప్రాధాన్యత ఇస్తామని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కు అధిక ప్రాధాన్యత ఇచ్చేవారని వారు చూపిన బాటలోనే మేము కూడా జిల్లాలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి యూత్ కాంగ్రెస్ గుండెకాయ లాంటిదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను యూత్ కాంగ్రెస్ ప్రతినిధులు క్షేత్రస్థాయిలో తీసుకెళ్లేలా పనిచేయాలని అన్నారు. అనంతరం యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మాట్లాడుతూ జిల్లా కమిటీతో పాటు నియోజకవర్గ, మండల కమిటీలను సమన్వయం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచనల మేరకు శక్తి వంచన లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పనిచేస్తామన్నారు. తనను యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ప్రతిపాదించిన స్వర్గీయ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తన గెలుపుకు విశేష కృషిచేసిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర నేత పోతు భాస్కర్, రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గుడిపాటి నర్సయ్యలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో సర్పంచులుగా, ఉప సర్పంచ్ లుగా, వార్డు సభ్యులుగా విజయం సాధించిన యూత్ కాంగ్రెస్ నాయకులను సమావేశానికి ముఖ్యఅతిథులుగా హాజరైన యూత్ కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జులు వేలిమినేటి సురేష్, రమ్య కృష్ణ, సునీల్ లతో కలిసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ము జవహర్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రావ్య సుధీర్ రెడ్డి, కందుకూరి అంబేద్కర్, జిల్లా జనరల్ సెక్రెటరీ గునగంటి నాగరాజు గౌడ్, విజయ భాస్కర్, సోషల్ మీడియాలో ఇంచార్జ్ రామడుగు నవీన్ చారి, అసెంబ్లీ అధ్యక్షులు అబ్దుల్ అజీమ్, జవీద్, పట్టణ అధ్యక్షులు బొడ్డు సాయి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ వినయ్, పవన్, సుదీర్, మండల అధ్యక్షులు వాలీ, అల్లేష్, శివ, సృజన్, సమీర్, గణేష్, మహేందర్, టీ సాయి, , చెంచల నిఖిల్ నాయుడు, లక్మణ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమస్యల పరిష్కార సంజీవని కాంగ్రెస్ పార్టీ... ఏం రాధాకృష్ణ

ఘనంగా కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు..

**చిలకలూరిపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** భారతదేశ చరిత్రలో శ్రీరాముడు, మౌర్యులు గుప్తుల పాలన స్వర్ణ యుగమని కీర్తించబడితే స్వాతంత్ర్యానంతర భారత దేశ చరిత్రలో కాంగ్రెస్ పార్టీ పాలన స్వర్ణ యుగం వంటిదని చిలకలూరిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమం కార్యాలయం వద్ద ఘనంగా జరిగింది. కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ఎం రాధాకృష్ణ ఆవిష్కరించారు. కాంగ్రెస్ జెండా దేశానికి, దేశ ప్రజలకు అండ అనే నినాదం సుపరిపాలన అందించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ రుజువు చేసిందని అన్నారు. భిన్న మతాలు భిన్న కులాలు భిన్న భాషలు భిన్న సంస్కృతుల మిళితమైన భిన్నత్వ భారతాన్ని ఏకత్వభారతంగా మార్చిన ఘనత భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్రే స్వాతంత్ర్య నంతర భారతదేశ చరిత్రని పలువురు వక్తలు విశ్లేషణాత్మకంగా వివరించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు ఓటములను సమంగా స్వీకరిస్తుందని గెలిస్తే పొంగిపోదు ఓడితే కృంగిపోదు అనేది జగమెరిగిన సత్యం అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ భారతదేశానికి ఏం చేసింది అని ప్రశ్నించే నరేంద్ర మోడీ తన 11 సంవత్సరాల పాలనా కాలంలో ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు అభివృద్ధి భారతాన్ని అప్పుల భారతం గా మార్చిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీకే దక్కిందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చేరెడ్డి శ్రీరామ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శులు రెడ్డెం నర్సిరెడ్డి, షేక్ బాజీ వంకాయలపాడు ,నాదెండ్ల, యడ్లపాడు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ బాజీ, సాగి నరసింహారావు రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ నస్రుద్దీన్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కళ్యాణం రాఘవయ్య, న్యాయవాది ఎప్పాల అంజిరెడ్డి మైనారిటీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ లాలూ సలాం, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు షేక్ అక్బర్, షేక్ ఫక్రుద్దీన్ షేక్ బషీర్, జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శులు తాళ్లూరి నాగేశ్వరరావు, మంగళగిరి శ్రీనివాసరావు, ఎస్సీ నాయకులు పల్లె పోగు రాజు, సంపంగి రావు, ప్రత్తిపాటి కోటయ్య యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కారుచోల స్వప్న కుమార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల వెంకటరత్నం, దాసరి శ్యాం బాబు షేక్ మునీర్, ఉప్పు రామకృష్ణ పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రెస్ క్లబ్ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పిస్తాం

-నిష్పక్షపాతంగా ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలి..

-ప్రెస్ క్లబ్ లావాదేవీలపై ఆడిట్ నిర్వహించాలి

- ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో ప్రెస్ క్లబ్ నిర్వహణ మరియు ఎన్నికల నిర్వహణ కొనసాగాలి

జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జాయింట్ కలెక్టర్ మేఘస్వరూప్ లను కలిసిన జేఏసీ బృందం





**రాజమహేంద్రవరం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** సమస్యల వలయంగా మారిన ప్రెస్ క్లబ్ సమస్యలకు సాస్వత పరిష్కారం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ మేఘస్వరూప్ పేర్కొన్నారు. ప్రత్యేకాధికారి పర్యవేక్షణలో ప్రెస్ క్లబ్ నిర్వహణ మరియు ఎన్నికలను నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జాయింట్ కలెక్టర్ మేఘస్వరూప్ లను శనివారం జేఏసీ బృందం మరియు వర్కింగ్ జర్నలిస్టులు పలువురు శనివారం స్థానిక కలక్టరేట్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ సమస్యను వారికి వివరిస్తూ గత ఏడు సంవత్సరాలుగా ప్రెస్ క్లబ్ లో ఎటువంటి ఎన్నికలు నిర్వహించకుండా స్తబ్దతగా ఉ ందని, తక్షణమే దీనిపై చర్యలు తీసుకొని ఎన్నికలు జరిపించాలని వారు కోరారు. గడిచిన ఏడు సంవత్సరాల కు సంబంధించి ఎ లావాదేవీలపై, ఆడిట్లపై విచారణ జరిపించాలని, లావాదేవీల పై పలు అవనుమానాలు ఉన్నాయని, వాటిపై విచారణ జరిపించి బహిర్గతం చేయాలని జేఏసీ సభ్యులు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మరియు జాయింట్ కలెక్టర్ మేఘ స్వరూప లకు విన్నపించుకున్నారు. దానితోపాటుగా ప్రభుత్వమే ప్రెస్ క్లబ్ ఎన్నికల కోసం ఒక ప్రత్యేక స్పెషల్ ఆఫీసర్ నియమించాలని ఆయన సమక్షంలో ప్రెస్ క్లబ్ ఎన్నికలు నిర్వహించాలని కోరారు.

**స్పందించిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్లు...**

కలెక్టర్ మాట్లాడుతూ డిసివో తో మాట్లాడి మరో రెండు, మూడు రోజుల్లో సమస్యత్మకంగా మారిన ప్రెస్ క్లబ్ సమస్యకు సాస్వత పరిష్కార దిశగా కార్యచరణ ఉంటుందని హామి ఇచ్చారు. దీంతో జెఎసి బృదం ఆనందం వ్యక్తం చేశారు.

# 65 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం



**రాజమహేంద్రవరం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** స్థానిక 9వ డివిజన్ ఏవీ అప్పారావు రోడ్డులో రూ. 65 లక్షలతో అభివృద్ధి పనులకు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. సదరు రోడ్డులోని షాలోమ్ చర్చ్ దగ్గర నుంచి ఆ పరిసరాల్లోని డ్రైనేజీలపై స్లాబ్ లు వేసేందుకు తదితర అభివృద్ధి పనుల నిమిత్తం పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ 9వ డివిజన్లోనే సుమారు రూ. 12 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పార్కులను అభివృద్ధి చేసినట్టు తెలిపారు. 9వ డివిజన్లోనే ఇంకా అనేక అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందన్నారు. గత వైకాపా పాలకులు ఈ ప్రాంతాన్ని విస్మరించారని, ఒక్క రోడ్డు కానీ... డ్రైనేజి కానీ అభివృద్ధి చేసిన దాఖలాలు లేవని మండిపడ్డారు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నగరంలో సుమారు రూ. 290 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వైకాపా ఐదేళ్ల పాలనలో ప్రజా అవసర పనులు కనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. గత పాలకులు ప్రజలకు అవసరమైన పనులు మానేసి ఆడంబరాలకు వెళ్లి ప్రజాధనం దుర్వినియోగం చేసి అనాలోచిత పనులు చేపట్టారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏంకావాలో పనులే చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైల దేవస్థానంలోసాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగ శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి కళాక్షేత్రం, నెల్లూరు వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నాయి. ఈ కార్యక్రమములో వినాయకస్తుతి,శివాష్టకం, శివపాదమంజీరనాదం, భో శంభో. శివశంభో, జతిస్వరం, నమశ్శివాయతే, శంభో శివశంభో తదితర గీతాలకు జ్యోత్స్న, దివ్యశ్రీ, చిన్మయి, శరణ్య, రమ్య, వేదశ్రీ, లలిత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

# తెర్నేకల్‌లో కాలువల నిర్లక్ష్యం రోడ్లపైకి ఉప్పొంగుతున్న మురుగునీరు

దోమల బెడదతో ప్రజల ఆవేదన స్పందించని అధికారులు



**దేవనకొండ డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో డ్రైనేజీ కాలువల దుస్థితి గ్రామస్తులను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. గ్రామంలో ఉన్న ప్రధాన, అంతర్గత కాలువల్లో చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు సక్రమంగా ప్రవహించక రోడ్లపైకి పొంగి వస్తోంది. దీంతో ప్రధాన వీధులతో పాటు కాలనీల రహదారులు మురుగునీటితో నిండిపోయి దుర్గంధం వ్యాపిస్తోంది. కాలువల శుభ్రతను పూర్తిగా విస్మరించడంతో గ్రామం అంతా అస్వచ్ఛతకు నిలయంగా మారిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న మురుగునీటిలో దోమలు విపరీతంగా పెరిగి, డెంగ్యూ, వైరల్ ఫీవర్, చర్మవ్యాధులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించకపోవడం, క్రమం తప్పకుండా శుభ్రపరిచే పనులు చేయకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పరిస్థితి మరింత తీవ్రంగా మారే అవకాశముందని వారు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ, సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే కాలువల శుభ్రపరిచే పనులు చేపట్టి, మురుగునీరు రోడ్లపైకి రాకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఈ విషయమై వివరణ కోరేందుకు పంచాయతీ సెక్రటరీని చరవాణి ద్వారా మనం న్యూస్ ప్రతినిధి సంప్రదించేందుకు ప్రయత్నించినా ఫోన్ లిఫ్ట్ కాలేదని తెలిపారు.

# దేవనకొండ మండల సమస్యలపై అధికారులతో జనసేన ఇన్‌ఛార్జ్ వెంకప్ప చర్చ

ప్రజా సమస్యల పరిష్కారానికి సమన్వయం అవసరం తెర్నేకల్ వెంకప్ప



**దేవనకొండ, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** ఆలూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌ఛార్జ్ శ్రీ తెర్నేకల్ వెంకప్ప గారు దేవనకొండ మండల కేంద్రంలో గురువారం అధికారులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీమతి జ్యోతి గారిని, దేవనకొండ సీఐ శ్రీ వేణుగోపాల్ గారిని వేర్వేరుగా కలిసి మండలానికి సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలంలో నెలకొన్న త్రాగునీటి సమస్యలు, కాలువల దుస్థితి, పారిశుధ్య లోపాలు, రహదారి భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ వంటి ప్రజా సమస్యలను వెంకప్ప గారు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల లోపాల వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సందర్భంగా వెంకప్ప గారు మాట్లాడుతూ, ప్రజలకు సంబంధించిన సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉండకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమస్యలపై తక్షణమే స్పందించి ప్రజలకు న్యాయం చేయాలన్నదే జనసేన పార్టీ ఆశయమని స్పష్టం చేశారు. అధికారులు సైతం మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగాలని ఈ భేటీలో ఉమ్మడి అభిప్రాయం వ్యక్తమైంది.

# 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక

యంఇఓలు ఆంజనేయులు, మల్లు నాయక్



**యర్రగొండపాలెం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పదోతరగతిలో 100 % ఉత్తీర్ణతే లక్ష్యంగా 100 రోజుల ప్రణాళిక అమలు చేయాలని ఆంజనేయులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ గురుకుల పాఠశాల బాలురు న్యూ పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు సూచనలు సలహాలు యివ్వటం జరిగింది.ప్రభుత్వం వారు పంపిణీ చేసిన మెటీరియల్ విద్యార్థులకు పంపిణీ చేసి బాగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు , మండలానికి మంచిపేరు తీసుకుని రావాలన్నారు.పాఠశాలలో గైర్హాజరు అయిన విద్యార్థుల ఇంటికి పాఠశాల సిబ్బందితో వెళ్లి కౌన్సెలింగ్ నిర్వహించి పాఠశాలకు వచ్చేవిధంగా చర్యలు తీసుకున్నారు. ప్రతీ విద్యార్థికీ పరీక్షలంటే లేనిపోని భయాందోళనలకు గురౌతుంటారనీ అలాంటి భయాలు పోవాలంటే ఈ 100 రోజుల ప్రణాళిక చక్కగా ఉపయోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయన్నారు.మండలంలోని ఉపాధ్యాయులందరూ చక్కని పనితీరుతో ప్రణాళికా బద్ధంగా తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులకు చక్కని సూచనలిస్తున్నారని వారందరినీ అభినందించారు. మల్లూనాయక్ గంజివారి పల్లి ఉన్నత పాఠశాలలో సందర్శించి చక్కని సూచనలు సలహాలు యిచ్చి 100 రోజుల ప్రణాళిక చక్కగా ఉపయోగించుకోవాలనీ , విద్యార్థులు ఉపాధ్యాయులు చక్కని అవినాభావ సంబంధంతో వుండాలనీ విద్యార్థులు క్రమశిక్షణతో ఈ 100 రోజుల ప్రణాళికలు ఉపయోగించుకుంటే చక్కని ఫలితాలు వస్తాయన్నారు.అంతకుముందు %ూూఐ=ూ% పాఠశాలలో చదువుతున్న 18 మంది 10 వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ప్రిన్సిపల్ సురేష్ తో కలసి పంపిణీ చేశారు .కార్యక్రమంలో యంఇఓల లతో పాటు ఉపాధ్యాయులు బాబు, విజయ కుమార్, శ్యామ్ తల్లితండ్రులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న యాదగిరికి అపన్న హస్తం అందించిన జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు



**రాజపేట డిసెంబర్ 28. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో నివాసం ఉంటున్న కుదుదుల (కప్పెర) యాదగిరి ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జైశ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు యాదగిరికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, రాజపేట సర్పంచ్ కోయ మధు, సభ్యులు బిర్రు సురేష్, కాసోజు సంపత్, కుమ్మరి లక్ష్మణ్, సంగెం వేణు, మధు, సాధన బోయిన శంకర్, మేక రవి, చిగుళ్ల బీరప్ప, సకినాల చిరంజీవి, సట్టు బాలకిషన్, ఎక్కడదేవి శ్రీహరి, జన్నె సిద్దులు, ఎండి సలావుద్దీన్, కాలనీవాసులు ఎర్రగోకుల కిష్టయ్య, హరిబాబు, మహేందర్, మణికంఠ, గొల్లపల్లి రాజు, యాదగిరి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం



**వలిగొండ డిసెంబర్ 28.( అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలో శనివారం రోజున వెలిమినేటి శంకరయ్య గుండెపోటుతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న తుమ్మల రవీందర్ రెడ్డి మృతుడి నివాసానికి వచ్చి పూలమాల వేసి మృతుడి కుటుంబాన్ని ఓదార్చి వారి కుటుంబానికి 10000 వేల రూపాయలు మరియు తుమ్మల ప్రభాకర్ రెడ్డి 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆరో వా వార్డు మెంబర్ బాసాని శ్రీనివాస్ చిట్టేడి రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున సదన్ పేరుతో నకిలీ వెబ్ సైట్లను వెంటనే కట్టడి చేయాలి భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత దేవస్థానం అధికారులదే



**శ్రీశైలం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలదేవస్థానం లో మల్లికార్జున్ సదన్ పేరుతో నకిలీ వెబ్సైట్ ఆధారంగా శ్రీశైలం విచ్చేస్తున్న భక్తుల నుండి డబ్బులు దండుకుంటున్న కేటుగాళ్లను అరికట్టడంలో దేవస్థానం అధికారులు పూర్తిగా విఫలమయ్యారు. గత నెల కిందట టూరిజం నకిలీ వెబ్సైట్ పైన టూరిజం అధికారులు తక్షణమే స్పందించి సదరు నకిలీ వెబ్సైట్ను బ్లాక్ చేయించడం జరిగింది. కానీ దేవస్థానం అధికారులు ఈ మల్లికార్జున సదన్ అనే ఫేక్ వెబ్సైట్ని ఎందుకు బ్లాక్ చేయించలేకపోతున్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో శ్రీశైలానికి విచ్చేస్తున్న భక్తులు ఈ విధంగా మోసపోవడం బాధాకరం. ఇప్పటికైనా దేవస్థానం అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని సదరు నకిలీ వెబ్సైట్ మల్లికార్జున్ సదన్ అనేదాన్ని తక్షణమే నిలుపుదల చేయవలసిందిగా భారతీయ జనతా పార్టీ చదువుల శ్రీను కోరారు

# జిల్లాస్థాయి అబాకస్ వేదిక్ మాథ్స్ లో ఎఫ్ ఆర్ హైస్కూల్ ఫస్ట్ ప్రైజ్



**దేవనకొండ డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** అబాకస్ వేదిక్ మ్యాథ్స్ జిల్లా స్థాయిలో జరిగిన పోటీ పరీక్షలలో ఎఫ్ ఆర్ హై స్కూల్ విద్యార్థులు ప్రథమ బహుమతులు సాధించినట్లు కరస్పాండెంట్ పీ. రఘునాథ్, ప్రధాన ఉపాధ్యాయులు బి ఉచ్చి రప్పలు తెలిపారు. ఆదివారం ఎమ్మిగనూరు పట్టణం నలంద జూనియర్ కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో వీరు గెలుపొందినట్లు తెలిపారు. వేదిక్ మ్యాథ్స్ లో ఎస్. సాధిక్ అలీ ఫస్ట్ ప్రైజు సాధించారని,వారు చెప్పారు. అలాగే అబాకస్ సీనియర్ లెవెల్ లో ఫస్ట్ ప్రైజ్ ఎస్ రెహానా సాధించినట్లు వారు చెప్పారు. అబాకస్ స్టార్ లెవెల్ లో బి దర్శన్ అనే విద్యార్థి కూడా ఫస్ట్ ప్రైజ్ సాధించినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగిన పోటీలలో ఎఫ్ఆర్ హై స్కూల్ మూడు బహుమతులు సాధించటం పట్ల హర్షం వెలిబుచ్చారు. అలాగే విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ ఎం డి భాష, పి శ్రావణి, పరమేశు,ఈ .హేమలత , బద్రునీషా తదితరులు పాల్గొన్నారు

# పెన్ పవర్ దిన పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్





**పుల్లల చెరువు డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పుల్లల చెరువు మండల కేంద్రంలో పెన్ పవర్ దిన పత్రిక క్యాలండర్ ను ఆవిష్కరించిన టీడీపీ మండల కన్వీనర్ పోట్ల గోవింద్ . ఈ సందర్భంగా పోట్ల గోవింద్ మాట్లాడుతూ, పెన్ పవర్ పత్రిక పత్రికా రంగంలో తనదైన శైలితో ముందుకు సాగుతూ, ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తోందని కొనియాడారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశగా అడుగులు వేయడంలో పెన్ పవర్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు.సమాజంలో మార్పు తీసుకురావడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్న ఆయన, నిజాయితీగా, నిష్పక్షపాతంగా కథనాలు ప్రచురిస్తూ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకున్న పెన్ పవర్ పత్రిక భవిష్యత్తులో మరింత ఎత్తులకు చేరాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే పత్రికగా పెన్ పవర్ కొనసాగాలని ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు పాలెం ఎంపీటీసీ పెద్దింటి వెంగయ్య, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కేశనపల్లి బక్కయ్య, సిపిఐ మండల కార్యదర్శి గురునాథం,సుధాకర్, కాయకోకుల వీరాంజీ, పత్రిక విలేకరులు పాల్గొన్నారు. అనంతరం క్యాలండర్ రూపకల్పనను అందరూ ప్రశంసించారు.

# శనైశ్చరస్వామి ఆలయ నిర్మాణానికి 30000 విరాళం



**డోన్ ప్రతినిధి, డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** డోన్ పట్టణంలోని స్థానిక శ్రీ సకల శుభంకర శనైశ్చరస్వామి ఆలయ నిర్మాణంలో భాగంగా పట్టణవాసులు శ్రీ %ూా%.మద్దిలేటి రెడ్డి (అగ్రిసోల్ ఇండియా ప్రైవెయిట్ లిమిటెడ్) %=ం%. 30,000/- చందా విరాళంగా ఇచ్చి, తమ యొక్క హిందూధర్మాన్ని చాటుకున్నారు. ఆలయ నిర్మాణం కొరకు ప్రతి ఒక్క హిందువు పాల్గొని స్వామి వారి కృపా కటాక్షలు పొందగలరని ఆలయ ప్రధాన అర్చకులు విహారి స్వామి తెలిపారు....

# ఎస్సై లక్ష్మీకాంతం ఆధ్వర్యంలో పేకాట శిబిరంపై దాడి

ముగ్గురు అరెస్ట్.

-3250 రూపాయలు నగదు స్వాధీనం



**ప్రత్తిపాడు డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకోవడమే కాకుండా,3250 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం తెలిపారు.ఆమె తెలిపిన వివరాల ప్రకారం తమకు వచ్చిన ముందస్తు సమాచారం మేరకు ప్రతిపాడు మండలం పోతులూరు గ్రామ శివారున పేకాట శిబిరంపై తమ సిబ్బందితో దాడి చేసి ముగ్గురిని అదుపులోకి తీసుకోవడమే కాకుండా,వారి వద్ద నుండి 3250 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై లక్ష్మీకాంతం తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట,గుండాట కోడిపందాలు వంటి జూదాలు,అసాంఘిక కార్యకలాపాలకు ఎవరు పాల్పడినా ఉపేక్షించేది లేదన్నారు.అట్టి వారిపై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై లక్ష్మికాంతం తెలిపారు.ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే 112,9440796570,9330796530 నెంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మికాంతం ప్రజలను కోరారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559

# మనసు.. కవిత్వం



కట్టుబాట్లను వదిలేసినప్పుడు సంతోషంగా ఉన్నా, తర్వాత సమాజం నుంచి వచ్చే విమర్శల వల్ల దుఃఖమూ కలుగుతుంది. మనసు ఒక్కోసారి ఆకాశంలో విహరిస్తున్నట్టుగా, ఒక్కోసారి దుఃఖపడుతూ, ఒక్కోసారి నిస్తేజంగానూ, నిరుత్సాహంగానూ ఉంటుంది. మన మనసు ఎలా ఉంటే, ఆ భావం ముఖంలో ప్రతిఫలిస్తూ ఉంటుంది. ఒక మనిషి చెడ్డవాడా, మంచివాడా అనే నిర్ణయం మనసును బట్టే ఉంటుంది. అందుకే, ఎందరో వాగ్గేయకారులు, గేయ రచయితలు ఎంతో అనుభవంతో, మనసును సంబోధిస్తూ రచనలు చేశారు. భారతీయ సంగీతంలో, వివిధ సాహిత్య రీతుల్లో మనసును సంబోధిస్తూ అనేక రచనలు చోటుచేసుకున్నాయి. మనసుకు ఒక రూపం అంటూ లేదు. కానీ, మన ఇంద్రియాలకు మాత్రం అధికారి మనస్సే. మనం ఏ పనిచేసినా, అది మనసుతో ముడిపడి ఉంటుంది. మనిషి పురోగతికి, తిరోగతికీ మనసే కారణం. అందుకే అది స్వేచ్ఛగా తిరగాలని, కట్టుబాట్లను వదిలేయాలని చూస్తుంది. మనసు, దాని స్వరూప స్వభావాలు, జీవితంలో ఎదురయ్యే వివిధ సందర్భాల్లో మనసు తీరుతెన్నులు ఎలా ఉంటాయో అనుభవపూర్వక రచనల సాహిత్యాలను పరిశీలించి తెలుసుకుం దాం. భారతీయ సంగీతంలో మనసును సంబోధిస్తూ వెలువడిన వివిధ రీతులైన శాస్త్రీయ, భక్తి, లలిత, జానపద, చలనచిత్ర సంగీతాలు ఎలా ఉన్నాయో, ఆయా రచనల భావం, ఆ రచనల్లో గల సాహిత్య విలువలను ఒకసారి సింహావలోకనం చేద్దాం.

### మొదటగా శాస్త్రీయ సంగీతం...

సామవేద జనితమైన శాస్త్రీయ సంగీతం హిందుస్తా నీ, కర్ణాటక సంగీత బాణీలుగా ఉన్నది. వీటిలో కర్ణాటక సంగీతం, మన దక్షిణ భారతానికి చెందిన ది. ఈ సంగీత రీతిలో మనసు మీద రచనలు ఎక్కువగా తెలుగులో తర్వాత సంస్కృతం, హిందీ, తమి ళం, కన్నడం వంటి ప్రాంతీయ భాషల్లో వచ్చాయి. 18వ శతాబ్దానికి చెందిన వాగ్గేయకారులైన త్యాగ య్య, శ్యామశాస్త్రి, ముత్తుస్వామి దీక్షితులు కర్ణాటక సం గీతానికి త్రిమూర్తులు. వీరికృతులు, కీర్తనలు, రచనలు, నేటి శాస్త్రీయ సంగీతం అనేంతగా సంగీత ప్రపంచాన్ని ప్రభావితం చేశాయి. ఈ ముగ్గురిలో త్యాగరాజ స్వామి రచనలు అప్పటి సామాజిక పరిస్థితులకు దగ్గరగా ఉం డటం వల్ల విశేష ఆదరణ పొందాయి. త్యాగరాజు రామభక్తుడు. వూంఛవృత్తి చేస్తూ జీవనం గడిపేవాడు. ఐహిక సుఖములను వదిలి రాముని పరబ్రహ్మగా భావించి నాదోపాసన ద్వారా తరించాడు. ఆయన కృతులలో మనసును సంబోధిస్తూ, మనసుకు వివిధ విషయాల గురించి బోధిస్తూ సాగే రచనలుఎక్కువగా ఉన్నాయి. 'మనసా ఎటులోర్తునే, నా మనవిని చేకొనవే/ దినకరకుల భూషణుని' అంటూ మనసును చెడు స్నేహాలు చేయకుండా, తరింపజేసే మార్గం తెలుపమంటూ వేడుకుంటున్నట్టుగా సాగుతుందీ పాట. 'అలాగే, ఉండేది రాముడొకడు/ ఊరక చెడిపోకే మనసా/ ధర్మాత్ముడు, సర్వసముడు క్షేమకరుడు త్యాగరాజ చిత్తహితుడు/ జగము నిండి' అనే ఈ కీర్తనలో సగుణ రూపుడైన రాముడికి, నిర్గుణమైన పరబ్రహ్మ తత్వాన్ని ఆపాదించి మనసుకు బోధించడం కనపడుతుంది. ఈ కీర్తన 28వ మేళకర్త హరి కాంభోజి రాగంలో ఉన్నది. ఈ రచనలు శాస్త్రీయ సంగీతంలో మచ్చు తునకలు.

### భక్తి సంగీతంలో..

మన భారతీయ జీవనశైలిలో దేవునిపై భక్తి చాలా ఉంటుంది. అయితే, మనిషి ఏ మార్గంలో నడవాలన్నా దానికి మనసు సహకరించాల్సిందే. చిన్నప్పటి నుంచి రామభక్తుడైన త్యాగయ్య 'మనసు స్వాధీనమైన/ ఆ ఘనునికి/ మరి మంత్రతంత్రములేల?' అన్నాడు. అంటే, మనసు సహకారం మనిషికి ఎంత ప్రధానమైనదో దీని ద్వారా తెలుస్తున్నది.

### రామదాసు కీర్తనల్లో!

తెలుగునాట భజనల్లో తప్పకుండా వినవచ్చేవి రామదాసు కీర్తనలు. కంచర్ల గోపన్న తన భక్తి రచనల ద్వారా భక్త రామదాసుగా పేరుగాంచారు. అయితే రామదాసు తన మనసుకు, కేవలం రామునిపై భక్తి, వైరాగ్యాలనే కాకుండా, సామాజిక బాధ్యతను కూడా బోధించాడు. 'శ్రీరాముల దివ్య నామ స్మరణ చేయుచున్న చాలు ఘోరమైన తపములను / కోరనేటికే మనసా భాగవతుల పాదజలము/ పైన చల్లుకొన్న చాలు భగీరథికి పోయ్యేననే భ్రాంతి ఏటికే ' అంటూ ఒక చరణంలో, మరో చరణంలో సామాజిక బాధ్యతగా%ొ% 'పరుల హింస చేయకున్న /పరమ ధర్మమంతె చాలు/ పరుల రక్షింతునని/పల్క నేటికే దొరకాని పరుల ధనముల దోచక ఉండితె చాలు గురుతుగాను గోపురము, కట్టనేటికే మనసా' అంటూ ఘోరమైన తపస్సులు చేయవలసిన అవసరం లేదని, మహాభక్తుల పాద జలము చాలు, గంగానది వద్దకు వెళ్లనవసరం లేదనీ చాలా చక్కగా చెప్పారు. అలాగే పరాయివాళ్ల ధనం మీద ఆశపడి వాటిని దోచి పేరు రావడానికి గుడి గోపురాలు కట్టించినా నిష్ఫలమని సామాజికపరంగా అందరికీ కనువిప్పు కలిగించే విధంగా కీర్తనలు చేశారు. మనసుకీ, మనిషికీ మార్గనిర్దేశనం చేయగల ఈ కీర్తన, సాహిత్యపరంగా రామదాసుచే కావించబడిన ఒక గొప్ప మానస సంబోధన.

### లలిత సంగీతం...

గ్రామ ఫోన్ రికార్డులు, రేడియోల ద్వారా జనంలోకి చేరిన సంగీత రీతి లలిత సంగీతం. శాస్త్రీయ సంగీతానికి భిన్నంగా నూతనంగా ఉండే ఈ లలితగీతాలు సంగీతం, ప్రకృతి, ప్రేమా, భక్తి వైరాగ్యం దాకా స్పృశించని అంశం లేదు. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది. లలిత సంగీత లక్షణాన్ని బాలాంతరపు రజనీకాంతరావు ఆంధ్ర వాగ్గేయకార చరిత్ర రెండవ భాగంలో చెప్పారు. దేవులపల్లి కృష్ణశాస్త్రి, దాశరథి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, బసవరాజు అప్పారావు, నండూరి వెం కట సుబ్బారావు, బాపిరాజు, బాలాంతపు రజనీకాంతరావు వంటి రచయితలు.. విశ్వనాథ, సాలూరి రాజేశ్వరరావు, చిత్తరంజన్ వంటి స్వరకర్తలు.. ఘంటసాల, బాలమురళికృష్ణ, బాల సరస్వతి, అనసూయ, సుశీల, శ్రీరంగం గోపాలరత్నం వంటి గాయక శిఖామణులు లలిత సంగీతానికి పరిపుష్టిని చేకూర్చారు. మల్లవరపు విశ్వేశ్వర రావు రచించిన ఒక మానస బోధగేయం%ొ% 'మరపురాని కలలు కని, మరుదినమ్ము మేలుకొని నిరాశలే/ మిగులునని తెలుసుకొంటివా మనసా/ అలసి యుంటివా మనసా ప్రేమ నిన్న రోజుదని/ నేడు కరిగిపోయెననీ/ వేదనయే రేపటనీ తెల్ల మాయెనా! గుండెలు తల్లడిల్లెనా! మనసా! అలసటా యెనా మనసా!' అంటూ ప్రేమలో విఫలమైనప్పుడు మనసు పడే బాధను చక్కగా వివరిస్తుంది. ఒకరిపై ప్రేమ కలగాలన్నా లేదా ఏ విధమైన భావన కలగాలన్నా మనసుదే కీలకపాత్ర. కనుక ఈ గీతంలో ప్రేమ విఫలమైనప్పుడు కలిగే బాధను మనసే పడుతున్నట్టు భావించి కవి ఈ గీతాన్ని రాశారు. అలాగే కృష్ణశాస్త్రి కూడా 'ఒదిగిన మనసున, పొదిగిన భావం' అన్న లలితగీతానికి ఈమని శంకరశాస్త్రి సంగీతం సమకూర్చారు.

### జానపద సాహిత్యంలో

జానపద సంగీతం, సాహిత్యం పల్లె ప్రజల్లో అసువుగా పుట్టాయి. వీటికి సాధారణంగా రచయితలుండరు. ఉన్నా తెలియదు. పల్లెల్లో బుర్రకథలు, హరిదాసులు, యాచకుల వద్ద మనకు వినిపిస్తూ ఉంటాయి. ఇటువంటి వాటిలో ఎక్కువగా మనసుకు సంబంధించిన జ్ఞాన, వైరాగ్యాలను చూపే తత్వసాహిత్యం ఉంటుంది. 'ఇల్లు వాకిలి నాది ఇల్లాలు నాదనచు ఏల భ్రమసితివయ్య మనసా! కాలుని వలలోన/కానక చిక్కితివి కడతేరుటే త్రోవమనసా ఒంటరిగ యాగంటి దాసుని మదిలోన జంట బాయక వుండు మనసా' అంటూ సాగిన జానపద గేయం యాగంటి లక్ష్మప్ప రాసిన గేయంగా, 'ఆంధ్రుల కీర్తన వ్మాయ కళాసేవ' అని ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ గ్రంథంలో ఉన్నది. ఇటువంటి జానపద గేయాలు జ్ఞాన భాండాగారాలు. తర్వాతి తరాలవారి కోసం వీటిని భద్రపరచడం మన బాధ్యత.

### చలనచిత్ర సంగీతం..

మనసు గురించి పద్యాలతో ప్రారంభమై, నవరసాలను కురిపిస్తూ, అనేక రీతులను తనలోకి తీసుకుంటూ శాస్త్రీయ, లలిత, జానపద సంగీతాలకు దీటుగా చలనచిత్ర సంగీతం ఆవిర్భవించింది. సినీ గేయ రచయితల లో ఒకరైన ఆత్రేయకు మనసు కవి అని పేరు. మనసునే ప్రధాన కవితా వస్తువుగా తీసుకొని ఆయన ఎన్నో పాట లు రాశారు. వాటిలో మనసు స్వరూపాన్ని, స్వభావాన్నీ చక్కగా చూపిన ఈ పాట 'గుప్పెడు మనసు' లోనిది. 'మౌనమే నీ భాష ఓ మూగ మనసా తలపులు ఎన్నెన్నో కలలుగా కంటావు కల్లలు కాగానే కన్నీరు అవుతావు చీకటి గుహ నీవు చింతల చెలి నీవు నాటక రంగానివే మనసా/ ఎందుకు వలచేవో /ఎందుకు వగచేవో'.. ఎందుకు రగిలేవో మనసా' అని ఈ పాట సాగుతుంది. మంగళంపల్లి బాలమురళీకృష్ణ పాడిన ఈ పాట ప్రేక్షకుల మనసును దోచుకున్నది. నిజానికి, అనుకూల పరిస్థితుల్లో కంటే ప్రతికూల పరిస్థితుల్లోనే మనసు ఉనికిని గుర్తిస్తాం. ఇలా క్షణిక ఆనందాల వైపు తిరిగే మనసును, దాని స్వభావాన్ని ఎత్తి పొడుస్తూ, బతిమాలుతూ, ప్రేమ, ఆనందం, బాధ కలబోస్తూ, మనసు మీద రాసిన కవిత్వం, సాహితీ ప్రపంచంలో ఒక విశిష్ట స్థానం సంపాదించుకున్నది. శాస్త్రీయ సంగీతంలోని కృతుల లాగా పాండిత్యమే ప్రధానంగా కాకుండా, సాహిత్య రస భావానుగుణమైన రాగ రచనతో ఆధునిక గేయ రచనలను పాడే సంగీతం తొలి రోజుల్లో గీతావళి అని, ఆ తర్వాత లలిత సంగీతం అనీ వాడుకలోకి వచ్చింది.

# తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక




వాన వెలిశాక మట్టి వాసన, ఆరుద్ర పురుగుల సర్కస్ ఫీట్లు, పిచ్చుకల మట్టి స్నానాలు, వెన్నెల్లో ఆడిన ఆటలు, ఎండకాలం బావుల్లో ఈతలు ఈనాడేవి? మన చిన్నతనం మనకు చిన్నతనం కాదు. బాల్యం మళ్లీ రమ్మంటే వస్తుందా? 'అనుభూతులను పోగొట్టుకున్న గుండె ఎడారి. అనుభూతులను పదిలపరచుకున్న గుండె సతత హరితారణ్యం'. ఇటువంటి మధురమైన భావాల సుమమాల డాక్టర్ నలిమెల భాస్కర్ 'సుద్దముక్క'. ఈ పుస్తకంలో శ్రామిక జనజీవన చిత్రణం ఆర్ద్రంగా ఉంటుంది. శ్రామికుల రుణం తీర్చుకోవాలనిపించేలా చేస్తుంది. తమ బతుకులను బండలకేసి బాదుకుంటూ మన బట్టలను గట్టున ఆరేస్తారు రజకులు. మన బట్టలను పిండి వాళ్లు తోలు బొమ్మలవుతారు. వాళ్లుతికిన దుస్తులతో మనం మన లోపలి ముఖాన్నీ, మురికినీ చాటు చేసుకొని రోజూ నాగరికులమవుతాం. ఎవరి బట్టలను వారికి, తప్పిపోకుండా అందించే అమోఘమైన జ్ఞాపకశక్తి వారిది. 'సమాజ కల్మషాన్ని కడిగివేయడానికి/ కంకణధారులైన వ్యక్తులు సంస్కర్తలైనప్పుడు/ తరతరాలుగా మైలబట్టల్ని/ మల్లెపూలు ఉల్లిపొరలూ చేసేందుకు/ కటి బద్ధులైన వీళ్ళూ సంస్కర్తలే'. ఇలాంటివన్నీ ఒక ఎత్తు అయితే.. ఉపాధ్యాయుని గురించి, సుద్దముక్క గురించి రాసిన ఆరు కవితలు మరొకెత్తు. ఆ ఆరు కవితలలో ఉపాధ్యాయున్ని ప్రపంచాన అగ్రభాగాన నిలిపారు నలిమెల. అధ్యాపకునికి అక్షరాభిషేకం చేశారు. 'అతడు కాలుమోపడం తోటే అణువణువూ అక్షరమవుతుంది/ అతని మాటల రెక్కల మీద/ పిల్లలు అత్యంత సురక్షితంగా/ జ్ఞాన విహాయసంలో విహరించి వస్తారు' అని ఉపాధ్యాయుడి ఔన్నత్యాన్నీ, 'క్లాసులో ప్రవేశిస్తున్న ప్రతిసారీ/ అతని కుడిచేతికి ఆరో వేలు/ అదనంగా మొలుస్తుంది/ అది కచ్చితంగా జ్ఞానం ఘనీభవించిన తెల్లని సుద్దముక్కే' అని చాక్‌పీస్ ప్రాధాన్యాన్ని వెల్లడిస్తారు. సుద్దముక్క సూర్యగోళం నుంచి కోసుకొచ్చిన రశ్మి శకలం. చందమామ నుంచి తీసుకొచ్చిన వెన్నెలగడ్డ అన్నప్పుడు భాస్కర్ కవిత్వం తారస్థాయికి చేరుతుంది. సౌందర్యోపేతం అవుతుంది. చాక్‌పీస్ విద్యార్థులకు 'సమస్తమైన దిక్కులను నిర్దేశించగల చుక్కాని/ తరగతికి వెళ్లే ఉపాధ్యాయునికి ఊపిరి గుళిక/ ఉపన్యాసకులకు ఊతకర్ర'. భాస్కర్ దృష్టిలో ఈ భూమండలం మీద ఏకైక లోకైక దర్శనీయ స్థలం 'బడి'. 'సుద్దముక్క' తెలుగు కవిత్వంలో ఓ వజ్రపు తునక. ఇందులో అడుగడుగునా కవిత్వం, అణువణువునా నవత్వం, ప్రతివాక్యం ఆస్వాదయోగ్యం, అనుభవైకవేద్యం.

# స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే కోట్ల





గందోత్సవ

**బేతంచర్ల డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్) :** నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివరాలలో వెలసిన ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన శ్రీ మద్దిలేటి నరసింహ స్వామి దేవస్థానం నందు ఘనంగా ముక్కోటి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ బ్రహ్మోత్సవాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కి ,ఆలయ ఉప కమిషనర్ మరియు కార్యనిర్వాహణాధికారి ఎం. రామాంజనేయులు మరియు ఆలయ సిబ్బంది ఆయనకు ఆయనకు పురోహితులతో కలిసి వేదమంత్రాలతో ఆహ్వానం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లకు ఎమ్మెల్యే పట్టు వస్త్రాలు సమర్పించి స్వామి అమ్మవార్ల దీవెనలు అందుకున్నారు.

**కార్యక్రమం నిర్వహించిన ఉప కమిషనర్ మరియు మాజీ చైర్మన్ ఎల్ల నాగయ్య.....**

బ్రహ్మోత్సవాలలో భాగంగా మొదటి రోజు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం విశ్వక్సేన ఆరాధన, హెూమ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామి అమ్మవార్లకు గంధోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మనోసారి మానవత్వాన్ని చాటుకున్న జనసేన నర్సీపట్నం ఇన్ చార్జ్ సూర్యచంద్ర

జనసేన ఆధ్వర్యంలో అనాధ పిల్లలకు దుస్తులు పంపిణీ





**నర్సీపట్నం డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం చుట్టుపక్కల ప్రాంతంలోని సుమారు 50 మంది అనాధ పిల్లలకు అవసరమైన దుస్తులను జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర ఆదివారం పంపిణీ చేశారు. పిల్లలకు కొత్త దుస్తులు అందజేయడంతో పాటు, వారితో మమేకమై వారి చదువు, ఆరోగ్యం, భవిష్యత్‌పై ఆరా తీశారు. వారి సమస్యలను శ్రద్ధగా విని, ఎప్పటికప్పుడు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ సేవాభావమే జనసేన పార్టీ మూల సిద్ధాంతమని, సమాజంలో ప్రతి ఒక్కరూ తన స్థాయికి తగ్గట్టుగా అవసరమైనవారికి సహాయం చేయాలి. అనాధ పిల్లలు కూడా సమాజంలో గౌరవంగా బ్రతికే హక్కు కలిగి ఉన్నారని, వారి అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి ముందుకు రావాలని కోరారు. ప్రజాసేవే లక్ష్యంగా నిరంతరం కార్యక్రమాలు చేపడుతున్న సూర్యచంద్ర చర్యలు నియోజకవర్గ ప్రజల్లో మంచి స్పందనను రాబట్టాయి. నాయకుడిగా మాత్రమే కాకుండా, ఒక సేవకుడిగా ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని స్థానికులు ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

## కనకదుర్గ అమ్మవారి నగరోత్సవాన్ని ప్రారంభించిన : ప్రత్తిపాటి





**చిలకలూరిపేట డిసెంబర్ 28 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలోని వినాయక ట్రస్టు ఆధ్వర్యంలో ఇంద్రకీలాద్రి మీద వేంచేసియున్న కనకదుర్గ అమ్మవారి అర్చక బృందం సారధ్యంలో నిర్వహిస్తున్న కల్యాణహెూత్సవం సందర్భంగా అమ్మవారి నగరోత్సవాన్ని ప్రారంభించడానికి మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి అర్చకుల ఆశీర్వాదం తీసుకున్నారు, అనంతరం నగరోత్సవం సందర్భంగా అమ్మవారి వేషధారణ, కోలాటాలు, వివిధ రకాల కళాకారులచే చేస్తున్న నృత్య ప్రదర్శనలు తిలకించి ఎంతో అద్భుతంగా ఉన్నాయని, చాలా ప్రతిష్టతో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న కమిటీ వారికి ప్రత్తిపాటి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరి సదాశివరావు, షేక్ కరిముల్లా, పఠాన్ సమద్, మద్దుమాల రవి, పిల్లి కోటి, రాచుమల్లు బదరి, తుబాటి శ్రీహరి, చంద్రపట్ల మణి, గాత్రం అజయ్, కొల్లా ఉమా, పొట్టి రత్నబాబు, ప్రమీల, కొత్త కుమారి, లక్ష్మీ తిరుమల, ఆలపాటి వెంకటరావు, అమరా మణి కుమార్, మధు, రాజా, కంచర్ల ప్రసాద్, కందుల రవి తదితరులు పాల్గొన్నారు..